# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 10 సంచిక :36 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: శుక్రవారం 04-04-2025 | పేజీలు:4 వెల: 2.00


## లక్ష్యం మేరకు యువ వికాస రుణాలను సకాలంలో పంపిణీ చేయాలి

సిరిసిల్ల, ఏప్రిల్ 03 : యువ వికాసం అమలుకు ప్రతి బ్యాంకుకు కేటాయించిన లక్ష్యం మేరకు రుణాలను సకాలంలో పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాక్కి ఇచ్చారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాడ్ రాజీవ్ యువ వికాసం పై బ్యాంకర్ల తో సన్నాహక సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా రాజీవ్ యువ వికాసం క్రింద అందించే యూనిట్ లకు మున్సిపాలిటీ, మండలాల పరిధిలో ఉన్న బ్యాంకులకు లక్ష్యాలను తెలిపారు. నిర్దేశించడం జరుగుతుందని, సబ్సిడీ మంజూరైన యూనిట్లకు తప్పనిసరిగా బ్యాంకు లింకేజీ రుణాలు పంపిణీ చేసి యూనిట్ గ్రౌండింగ్‌లో బ్యాంకులు తమ సహకారం అందించాలని అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుల పరిశీలన, తుది ఆమోదం సమయంలో బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ కూడా హాజరు కావాలని కలెక్టర్ కోరారు.స్క్రీనింగ్ కమిటీ సమావేశాల్లో హాజరు కావాలని, మండల స్థాయి అధికారులతో సమన్వయంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ పథకాన్ని విజయవంతం చేసింది అన్నారు. వివిధ కార్పొరేషన్ల ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు రూ.50 వేల నుంచి రూ.4 లక్షల వరకు

## మంత్రివర్గ విస్తరణలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయి..



హైదరాబాద్,తెలంగాణ రాజకీయాల్లో కీలకంగా మారిన బీసీ రిజర్వేషన్లపై టీపీసీసీ నేత మహేష్ గౌడ్ స్పందించారు. రాహుల్ గాంధీ బీసీ గర్జనకు హాజరవుతారని కాంగ్రెస్ ఎప్పుడు ప్రకటించలేదని స్పష్టం చేశారు. వక్ఫ్ బిల్లుతో సంబంధం ఉన్న అంశాల కారణంగా రాహుల్ గాంధీ ఈ కార్యక్రమానికి రాలేకపోయారని తెలిపారు. అయితే, బీసీ రిజర్వేషన్ల అంశంపై రాహుల్ గాంధీ పూర్తి మద్దతు ఇస్తారని హామీ ఇచ్చారు. అలాగే హైదరాబాదులోని HCU భూములపై ఇటీవల జరుగుతున్న చర్చ పై కూడా ఆయన స్పందించారు. HCU భూములు ప్రభుత్వానికి చెందినవేనని, ఇది కోర్టు పరిధిలో ఉన్న అంశమని ఆయన తెలిపారు. విద్యాసంస్థల అవసరాల కోసమే ఈ భూములను వినియోగించుకుంటామని స్పష్టం చేశారు.కేసీఆర్ హయాంలో జరిగిన భూ అక్రమాలపై చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, అవి నిరూపించగలమని మహేష్ గౌడ్ అన్నారు. ప్రభుత్వ భూములు అక్రమంగా ఆక్రమణకు గురైన వాటిని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు హైడ్రా తీసుకువచ్చామని వివరించారు. తెలంగాణ అభివృద్ధికి బీఆర్ఎస్, బీజేపీ అడ్డుపడుతున్నాయని మహేష్ గౌడ్ విమర్శించారు. ప్రభుత్వం తీసుకుంటున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఈ రెండు పార్టీలే ప్రధాన అడ్డంకిగా మారుతున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. %ఎజఖ% భూముల నుంచే మై హెూమ్‌కు వంద అడుగుల రోడ్డు అనుమతి ఎలా ఇచ్చారని మహేష్ గౌడ్ ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో ఇదే ఎలా జరిగిందో తమకు అనుమానం ఉందని, దానిపై విచారణ జరిపిస్తామని ప్రకటించారు. మూడేళ్లలో మేము అధికారంలోకి వస్తామని కేటీఆర్ పగటి కలలు కంటున్నాడు అంటూ మహేష్ గౌడ్ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ బలంగా ఉన్నదని, రాబోయే ఎన్నికల్లో ప్రజలు తమకు తిరిగి అవకాశం కల్పిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. అయితే ప్రస్తుతం జరగాల్సిన మంత్రివర్గ విస్తరణలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

## కంచ గచ్చిబౌలి భూములను ఎవరూ కొనవద్దు..

హైదరాబాద్, పొరపాటున కూడా కంచ గచ్చిబౌలి భూములను ఎవరూ కొనుగోలు చేయొద్దని.. మూడేళ్ల తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక ప్రభుత్వం ఆ భూములను వెనక్కి తీసుకుంటుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు స్పష్టం చేశారు. 400 ఎకరాల్లో అతిపెద్ద ఎకో పార్క్‌ని ఏర్పాటు చేసి హైదరాబాద్ ప్రజలు, హెచ్‌సీయూ విద్యార్థులకు కానుకగా ఇస్తామన్నారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'మా పార్టీ తరఫున ఓ మాట ఇస్తున్నాం. మూడేళ్లలో ప్రభుత్వంలోకి వస్తున్నాం. ప్రభుత్వంలోకి వచ్చాక ఆ 400 ఎకరాలను హైదరాబాద్, తెలంగాణలోనే అతిపెద్ద ఎకో పార్క్‌గా ఏర్పాటు చేస్తాం. ఇప్పుడే మేం స్పష్టం చేస్తున్నాం. ఎవరైనా రేవంత్‌రెడ్డి విసిరే బిస్కెట్లకు ఆశపడి.. రేవంత్‌రెడ్డి చెప్పే మాటలకు ఆశపడి ఆ ల్యాండ్‌లో ఒక ఇంచు కొనుగోలు చేసినా తిరిగి వెనక్కి తీసుకుంటాం' అని స్పష్టం చేశారు.

హైదరాబాద్ ప్రజలకు కానుక..

'అద్భుతమైన ఎకో పార్క్‌ని హైదరాబాద్ ప్రజలకు కానుకగా అందిస్తాం. సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులకు, హైదరాబాద్ ప్రజలకు గిఫ్ట్‌గా ఇస్తాం. హైదరాబాద్ ప్రజలు మాకు ఓట్లేసి గెలిపించారు. కాంగ్రెస్‌కు ఒక్క సీట్ ఇవ్వకుండా గెలిపించారు. 400 ఎకరాలను పొరపాటున ఎవరూ కొనవద్దు. కొంటే నష్టపోతారు. తర్వాత తప్పు పట్టొద్దు. ప్రభుత్వంలోకి వచ్చాక కాదు.. మూడేళ్ల ముందుగానే చెబుతున్నాం. ఈ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ విస్తరణ కాంక్షతో పని చేస్తుంది. మేం మాత్రం భవిష్యత్ తరాల కోసం ఆలోచిస్తున్నాం. వచ్చే తరాల కోసం ఆలోచించాలని మా నేత కేసీఆర్ చెప్పారు. మొన్నటి వరకు ఆ జాగ కోర్టులో ఉంది. ప్రైవేటు వ్యక్తులది కాదు.. ప్రభుత్వానిది కాదని కొట్లాడం. దాంతోనే ఆ ల్యాండ్ ప్రజలకు వచ్చింది. మేం కొట్లాడింది రియల్ ఎస్టేట్ కోసం కాదు కొట్లాడింది. ఆ ప్రాంతంలో పర్యావరణ పరిరక్షణ జరగాలి.. ఢిల్లీ మాదిరిగా మన నగరం మారొద్దు.. గాలి కాలుష్యంతో మాస్కులు వేసుకొని తిరిగి పరిస్థితి ఢిల్లీలో ఉన్నది. ఆ పరిస్థితి హైదరాబాద్‌కు రావొద్దని.. భవిష్యత్ తరాలు బాగుండాలంటే.. 400 ఎకరాల కంచ గచ్చిబౌలి భూములను ఎకో పార్క్‌గా మారుస్తాం' అని స్పష్టం చేశారు.

అందుకే హెచ్‌సీయూకి వెళ్లలేదు..

'పిల్లలు ఆందోళన చేస్తున్నారని.. వారితో కలవాలని మా నేతలు అంటున్నారు. మేం కూడా వెళ్లాలని ఆలోచించాం.. ఈ దుర్మార్గ కాంగ్రెస్ వాళ్లు మేం అడుగు పెట్టగానే.. బీఆర్ఎస్ వాళ్లు నడిస్తున్నారని అందుకే కొద్దిగా దూరం ఉన్నాం. ప్రభుత్వం వెనక్కి తగ్గకపోతే.. హైదరాబాద్ ప్రజలతో పాటు ప్రజాప్రతినిధులందరం హెచ్‌సీయూకి వెళ్తాం. ప్రభుత్వం వెనక్కి తగ్గి తీరాల్సిందే. ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టం. రాజ్యసభలో ఫ్లోర్ లీడర్ సురేశ్‌రెడ్డి, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర గట్టిగానే మాట్లాడారు. కేంద్రం జోక్యం చేసుకోవాలని.. హెచ్‌సీయూలో ఆందోళన జరుగుతుందని ప్రస్తావించారు. అట్లాగే హెచ్‌సీయూ విద్యార్థులు ఢిల్లీకి వెళ్తాం అపాయింట్‌మెంట్ ఇప్పించాలంటే ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిపించాం. వారికి మద్దతు ఇస్తున్నాం. లీగల్‌గా కొట్లాడుతున్న విద్యార్థులు, ఎన్‌జీవోలకు మద్దతు ఇస్తాం. ఇది రాజకీయ పోరాటం కాదు.. హైదరాబాద్, తెలంగాణ భవిష్యత్ కోసం పోరాటం. భూముల పరిరక్షణ కోసం పోరాడుతున్న వారికి




మద్దతుగా ఉంటాం' అని హామీ ఇచ్చారు.

మంత్రులవి పనికి మాలిన మాటలు..

'మంత్రులు పనికి మాలిన మాటలు మాట్లాడుతున్నరు. ఎక్కడ ఏం ఉందో వివరాలన్నీ ఉన్నయ్. ఇది నా రిపోర్ట్ కాదు. ఇండిపెండెంట్ ఏజెన్సీలు, హెచ్‌సీయూలో ఉండే ప్రొఫెసర్లు తయారు చేసిన రిపోర్ట్‌లో బోలెడు విషయాలు ఉన్నాయి. భూముల్లో చెరువులు, తాబేళ్లు, నెమళ్లు, జంతువులు ఉన్నయ్. ఇవన్నీ హెచ్‌సీయూ,హెచ్‌ఆర్‌సీ వెబ్‌సైట్‌లో వివరాలు ఉన్నాయి. యుద్ధానికి ఎలాగైతో వెళ్తారో.. మిలటరీ ట్యాంకులు వేసుకొని వెళ్లినట్లుగా దొంగలా బుల్డోజర్లు మోహరించింది. అక్కడ ఉండేది ఒకటి రెండు కాదు జంతువులు. అక్కడ నివసించే వారికి తెలుస్తుంది. రాహుల్ గాంధీని చివరగా అడుగుతున్నాం. పెద్దపెద్ద ఉపన్యాసాలు, మాటలు చెబుతుంటారు. మీరు ఆనాడు రోహిత్ వేముల విషయంలో.. మీరొస్తే హెచ్‌సీయూలో నిరసనలో పాల్గొనే ప్రజాస్వామిక పరిస్థితు ఆ నాడు కేసీఆర్ పాలనలో ఉండేది. మీరు, మీ ప్రభుత్వం ఏం చేస్తుంది ఇవాళ? ఆడపిల్లల జుట్లు జుంగడం, బట్టలు చినిగేలా కొట్టడం.. లాఠీఛార్జ్‌లు చేస్తున్నారు?' అంటూ మండిపడ్డారు.

రేవంత్‌రెడ్డికి ఇంకా అర్థం కావడం లేదు..

'హైదరాబాద్‌లో టైమ్స్ ఆఫ్ ఇండియా ఓ క్యాంపెయిన్ రన్ చేశారు ఆ మధ్యలో.. హైదరాబాద్‌లో కేబీఆర్ పార్క్ చుట్టూ ఫ్ల ఓవర్లు ఎస్ఆర్‌డీపీ కింద.. సేవ్ కేబీఆర్ అంటూ క్యాంపెయిన్ ప్రారంభించారు 700 చెట్లు కొట్టేస్తున్నారని. అక్కడ కేబీఆర్ వాకర్స్ నిరసన తెలిపితే మేం వెనక్కి తీసుకున్నాం. వాళ్ల కోసమే చేస్తున్నాం.. వాళ్లు వద్దనప్పుడు కేసీఆర్ ఆపేయాలని అన్నారు. ప్రజాస్వామిక లక్షణం ఆ పని చేస్తారు. ప్రజలు ఎప్పుడైనా ఏదైనా చెబితే వింటారు. నా అంత గొప్పవారు లేరనుకుంటే రేవంత్‌రెడ్డిలా ఉంటది. రేవంత్ అక్కడ ఏం లేవంటారు.. జింకలను పట్టుకొని నెహ్రూ జులాజికల్ పార్క్‌లో పెట్టారు. ఇది పార్క్ రిపోర్ట్‌లో స్పష్టంగా హెచ్‌సీయూలో జింకలు దొరికాయని.. మరి ముఖ్యమంత్రికి జింకలు కనపడుతయలేవటా? గుంట నక్కలు కనబడుతున్నయటా.. దేశమంతా కోడై కూస్తున్నా.. రేవంత్‌రెడ్డికి అర్థం కావడం లేదు. ఈ మీడియా సమావేశం హైదరాబాద్ ప్రజలపై కమిట్‌మెంట్‌ను తెలిపేందుకు.. 400 ఎకరాల కంచ గచ్చిబౌలి తిరిగి వెనక్కి తీసుకుంటామని.. ఆ భూములను ఎకో పార్క్‌గా మారుస్తాం' అని క్లారిటీ ఇచ్చారు.

## దీదీ సర్కార్‌కు షాక్...

బెంగాల్: పశ్చిమబెంగాల్ లోని మమతా బెనర్జీ సర్కార్‌కు భారీ షాక్ తగిలింది. రాజకీయాలను కుదిపేసిన ఉపాధ్యాయ నియామక కుంభకోణం వ్యవహారంలో సుప్రీంకోర్టు గురువారం సంచలన తీర్పు వెలువరించింది. పశ్చిమ బెంగాల్ స్కూల్ సర్వీస్ కమిషన్ చేపట్టిన టీచర్ల నియామకాల రద్దు చేస్తూ కోల్‌కతా హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సుప్రీంకోర్టు సమర్థించింది.ఈ మేరకు 2016లో చేపట్టిన 25,753 మంది టీచర్లు, నాన్ టీచింగ్ సిబ్బంది నియామకాలు చెల్లవని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. ఆ నియామకాలను రద్దు చేస్తూ గతంలో కోల్‌కతా హైకోర్టు ఇచ్చిన తీర్పును సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా ధర్మాసనం సమర్థించింది. టీచర్ల నియామక ప్రక్రియ చట్టవిరుద్ధంగా ఉందని కోల్?కతా హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై జోక్యం చేసుకునేందుకు ఎలాంటి కారణం కనిపించడం లేదని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా , జస్టిస్ పీవీ సంజయ్ కుమార్‌తో కూడిన ధర్మాసనం పేర్కొంది. అయితే, ఈ తీర్పుతో ప్రభావిత ఉపాధ్యాయులకు కాస్త ఊరట కల్పించింది. ఈ నియామక ప్రక్రియ కింద ఉద్యోగాలు సాధించిన టీచర్లు అప్పటివరకు అందుకున్న వేతనాలు, ఇతర భత్యాలను తిరిగి ఇవ్వాల్సిన అవసరం లేదని వెల్లడించింది.ఇక ఉపాధ్యాయ నియామకాల వ్యవహారంలో గతేడాది ఏప్రిల్‌లో కలకత్తా హైకోర్టు సంచలన తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. 2016లో చేపట్టిన 25,753 మంది టీచర్లు, నాన్ టీచింగ్ సిబ్బంది నియామకాలను రద్దు చేస్తున్నట్లు వెల్లడించింది. అలాగే ఉద్యోగాలు పొందిన వీరంతా తమ జీతాన్ని వెనక్కి ఇచ్చేయాలని స్పష్టంచేసింది. రికవరీ బాధ్యతను కలెక్టర్లకు అప్పగించింది. నియామక ప్రక్రియపై తదుపరి దర్యాప్తు చేపట్టాలని, మూడు నెలల్లో నివేదిక అందజేయాలని సీబీఐని ఆదేశించింది. కొత్తగా



రిక్రూట్‌మెంట్ చేపట్టాలని పశ్చిమబెంగాల్ స్కూల్ సర్వీస్ కమిషన్(ఎస్ఎస్‌సీ)కు స్పష్టంచేసింది. 2016లో రాష్ట్ర ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం ప్రవేశ పరీక్ష నిర్వహించారు. 24,640 ఖాళీల భర్తీ కోసం నిర్వహించిన ఈ పరీక్షకు 23 లక్షల మందికి పైగా అభ్యర్థులు హాజరయ్యారు. అయితే ఈ రిక్రూట్‌మెంట్‌లో అక్రమాలు చోటుచేసుకొన్నాయనే ఆరోపణలు వచ్చాయి. ఉన్న ఖాళీల కంటే అధికంగా 25,753 అపాయింట్‌మెంట్ లెటర్లు ఇచ్చారని పిటిషనర్ల తరఫు న్యాయవాది ఫిర్దౌస్ షమీమ్ పేర్కొన్నారు. ఇక న్యాయస్థానం తీర్పుపై సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. దీనిపై విచారణ జరిపిన సీజేఐ ధర్మాసనం ఫిబ్రవరి 10న తీర్పును రిజర్వ్‌లో పెట్టింది. తాజాగా తీర్పు వెలువరించింది.

## ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై విచారణ.. తుది తీర్పును రిజర్వ్ చేసిన 'సుప్రీం'




హైదరాబాద్,ఎమ్మెల్యేలు పార్టీ మారిన వ్యవహారంపై సుప్రీంకోర్టులో గురువారం మరోసారి విచారణ జరిగింది. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్ బెంచ్ ఎదుట స్పీకర్ కార్యదర్శి తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి వాదనలు వినిపించారు. స్పీకర్ నిర్ణయానికి కాలపరిమితి విధింపుపై ఇప్పటి వరకు ఎలాంటి తీర్పులు లేవన్నారు. మణిపూర్ వ్యవహారం పూర్తిగా భిన్నమైందని.. ఆ ఒక్క విషయాన్ని ప్రత్యేకంగా పరిగణించారని తెలిపారు. రాణా కేసు పూర్తిగా ప్రత్యేకమైందని.. ప్రస్తుత అంశానికి సరిపోదని సింఘ్వి పేర్కొన్నారు. అయితే, జస్టిస్ బీఆర్ గవాయ్ స్పందిస్తూ రాణా కేసులో జోక్యం చేసుకొని అనర్హత విధించిందని ప్రస్తావించారు.మీ దృష్టిలో 'రీజనబుల్ టైమ్' అంటే ఏంటని సింఘ్విని జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రశ్నించారు. సుప్రీంకోర్టుకు వచ్చిన తర్వాత న్యాయవాదుల తీరు పూర్తిగా మారిపోతుందని జస్టిస్ గవాయ్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో మాట్లాడిన వ్యాఖ్యలను మరోసారి ధర్మాసనం ఎదుట పాడి కౌశిక్‌రెడ్డి తరఫు న్యాయవాది ప్రస్తావించారు. అసెంబ్లీలో మాట్లాడితే ఏ కోర్టు నుంచైనా రక్షణ ఉంటుందని భావించారని న్యాయవాది సుందరం పేర్కొన్నారు. కనీసం సీఎం స్వీయ నియంత్రణ పాటించలేరా?.. గతంలో ఎలాంటి ఘనే జరిగిన తర్వాత కూడా ఇలాగే వ్యవహరిస్తే ఎలా? అని అంటూ సింఘ్విని జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు. ప్రతిపక్షం నుంచి అంతకు మించిన రెచ్చగొట్టే వ్యాఖ్యలు ఉన్నాయని సింఘ్వి తెలుపగా.. ఇప్పుడు అవన్నీ అప్రస్తుతమని పక్కన ధర్మాసనం పక్కనపెట్టింది.సీఎం మాటలు కోర్టు ధిక్కారం కిందకు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. తాము సంయమనం పాటిస్తున్నామని.. మిగతా రెండు వ్యవస్థలు అదే గౌరవంతో ఉండాలని జస్టిస్ గవాయ్ వ్యాఖ్యానించారు. స్పీకర్‌కు ఫిర్యాదు చేస్తే కోర్టు కేసులతో తీవ్రస్థాయిలో ఒత్తిడి తీసుకురావాలని చూశారని స్పీకర్ కార్యదర్శి తరఫు న్యాయవాది పేర్కొనగా.. సింగిల్ జడ్జి సూచనలు పాటిస్తే కేసు ఇక్కడి వరకు వచ్చేది కాదని.. సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన తర్వాతే నోటీసులు ఇచ్చారని జస్టిస్ గవాయ్ గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలుగా గెలిచి.. కాంగ్రెస్‌లో చేరినవారిపై అనర్హతపై సుప్రీంకోర్టులో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్లపై బుధ, గురువారాల్లో విచారణ జరిపిన ద్విసభ్య ధర్మాసనం.. తుది తీర్పును రిజర్వ్ చేసింది.

## వక్ఫ్ బిల్లును లోక్‌సభలో 'బుల్‌డోజ్' చేశారు : సోనియా గాంధీ



న్యూఢిల్లీ, వక్ఫ్ బిల్లును లోక్‌సభలో 'బుల్‌డోజ్' చేశారని కాంగ్రెస్ అగ్రనేత్రి సోనియా గాంధీ విమర్శించారు. వివాదాస్పద పరిస్థితులు, ఉద్రిక్త వాతావరణం మధ్య లోక్‌సభలో వక్ఫ్ సవరణ బిల్లు- 2024 ఆమోదం పొందిందని అన్నారు. వక్ఫ్ బిల్లు విషయంలో తమ పార్టీ వైఖరి స్పష్టంగా ఉందని సోనియా తెలిపారు. ఈ బిల్లును రాజ్యాంగంపై దారుణమైన దాడిగా ఆమె అభివర్ణించారు.దేశ రాజకీయాల్లో తీవ్ర వివాదానికి కారణమైన వక్ఫ్ సవరణ బిల్లుకు లోక్‌సభలో ఆమోదం లభించిన విషయం తెలిసిందే. నేడు ఈ బిల్లు రాజ్యసభ ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ఎగువ సభలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించడానికి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశమైంది. గురువారం ఉదయం పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సోనియా గాంధీ మాట్లాడారు. లోక్‌సభ ప్రొసీడింగ్స్‌ను బుల్‌డోజ్ చేశారని ఆరోపించారు. 12 గంటల పాటు చర్చించినప్పటికీ ప్రతిపక్షాల సభ్యులకు ఎక్కువగా మాట్లాడే అవకాశం ఇవ్వలేదని విమర్శించారు.ఈ బిల్లు దేశ ప్రయోజనాలు, ప్రజాస్వామ్యానికి మాయని మచ్చగా మారుతుందంటూ ఆందోళన వ్యక్తం చేశారు. నేడు ఈ బిల్లు ఎగువ సభ ముందుకు రాబోతోందని.. ఇక్కడ వ్యూహాత్మకంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పార్టీ సభ్యులకు సూచించారు. ప్రతిపక్ష పార్టీల సమన్వయంతో రాజ్యసభలో ఈ బిల్లును తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని కేవలం కాగితానికి పరిమితం చేస్తూ మోదీ ప్రభుత్వం దేశాన్ని అగాధంలోకి నెడుతోందని, రాజ్యాంగాన్ని ధ్వంసం చేయడమే బీజేపీ ప్రధాన ఉద్దేశమని సోనియాగాంధీ ఆరోపించారు. భారత దేశాన్ని తమ నిఘా నేత్రంగా మార్చుకోవాలని మోదీ ప్రభుత్వ ఉద్దేశాన్ని బహిర్గతం చేయాలని నేతలకు సూచించారు.కాగా, వక్ఫ్ సవరణ బిల్లుకు లోక్‌సభలో ఆమోదం లభించిన విషయం తెలిసిందే. బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు ఈ బిల్లును కేంద్ర న్యాయ, మైనారిటీ శాఖ మంత్రి కిరణ్ రిజిజు లోక్‌సభలో ప్రవేశపెట్టగా.. 12 గంటల పాటు అంటే అర్ధరాత్రి 12 వరకూ దీనిపై చర్చ సాగింది. అనంతరం ఓటింగ్ జరిగింది. ఈ బిల్లుకు అనుకూలంగా 282 మంది ఓటు వేశారు. 232 మంది దీన్ని వ్యతిరేకించారు. అర్ధరాత్రి 2 గంటల ప్రాంతంలో ఈ బిల్లకు ఓటింగ్ ద్వారా ఆమోదం లభించింది.

## పవన్ కల్యాణ్‌కి అసలు విజన్ అంటూ లేదు : ప్రకాశ్‌రాజ్

హైదరాబాద్,ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ (పవన్ కళ్యాణ్)ను ఉద్దేశించి సంచలన వ్యాఖ్య చేశాడు నటుడు ప్రకాశ్‌రాజ్. ఇప్పటికే చాలాసార్లు పవన్‌పై ఆరోపణలు చేసిన ప్రకాశ్ రాజ్ తాజాగా మరోసారి పవన్' గురించి మాట్లాడారు.రీసెంట్‌గా ఒక ఇంటర్వ్యూలో పల్గొన్న ఆయన మాట్లాడుతూ.. పవన్‌కి ఒక విజన్ అంటూ లేదని తెలిపాడు. ఎన్నికల ముందు ప్రజా సమస్యల గురించి మాట్లాడని పవన్ ఇప్పుడేమో సనాతన రక్షకుడినంటూ మతం రంగు పూసుకున్నాడంటూ తెలిపాడు. అధికారంలో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించకుండా సమయాన్ని ఎందుకు వృథా అక్కడ ప్రశ్నించారు. ప్రస్తుతం ఉన్న యువత నిరుద్యోగంతో బాధపడుతున్నారు. రోడ్లు బాగాలేవు. అవినీతి పెరిగిపోయింది వీటి గురించి పట్టించుకోవడం వదిలేసి సనాతన్ రక్షక్ అంటే ఎవడికి ఉపయోగం అంటూ ప్రకాశ్ రాజ్ అన్నారు.అలాగే తిరుపతి లడ్డూ వివాదంపై



కూడా స్పందిస్తూ, తాను సనాతన ధర్మానికి వ్యతిరేకం కాదని చెప్పారు. అది చాలా సున్నితమైన విషయమని, భక్తుల మనోభావాలతో ముడిపడి ఉంటుంది

## మంగళగిరిని దేశంలోనే నెంబర్ వన్ నియోజకవర్గంగా తయారు చేస్తా..

అమరావతి, యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీలో భాగంగా మంగళగిరి నియోజకవర్గంలోని తాడేపల్లి మండలం ఉండవల్లిలో సీతామహాలక్ష్మికి మంత్రి నారా లోకేష్ ఇంటి పట్టా అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈరోజు కూటమి ప్రభుత్వంలో పేదలందరికీ ఉచితంగా ఇంటి పట్టాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.. దశాబ్దాలుగా నివాసం ఉంటున్న చోటే పట్టాలు ఇవ్వాలని కోరారు.. మొదటి విడతగా మూడు వేల మందికి ఇంటి పట్టాలు ఇస్తున్నామన్నారు. అయితే, నేను మొదటిసారి మంగళగిరిలో పోటీ చేసి ఓడిపోయా.. మొదటి రోజు బాధపడినా మరుసటి రోజు నుంచి ప్రజల మనసులు గెలవాలని పని చెయ్యడం మొదలు పెట్టాను అని మంత్రి లోకేష్ వెల్లడించారు.ఇక, 2024లో నన్ను గెలిపించాలని కోరా.. ఎవరూ ఊహించని విధంగా రికార్డు మెజారిటీతో నన్ను గెలిపించారు అని మంత్రి నారా లోకేష్ తెలిపారు. స్వచ్ఛ మంగళగిరి పేరుతో దేశంలో ఈ నియోజకవర్గాన్ని నెంబర్ వన్ గా తయారు చేయాలని పని చేస్తున్నాను.. మంగళగిరి లక్ష్మీనరసింహా స్వామి ఆలయాన్ని అభివృద్ధి




చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మంగళగిరిలో అత్యంత ఆధునిక వసతులతో వంద పడకల ఆసుపత్రి నిర్మిస్తాం.. ప్రభుత్వ నిధులతో పాటు దాతల సహకారంతో అభివృద్ధి పనులు చేపడతాం.. మంగళగిరి చేనేతలు, స్వర్ణకారుల కోసం ప్రత్యేక నిర్మాణాలు చేపడతామని నారా లోకేష్ పేర్కొన్నారు.

## సంపాదకీయం

శుక్రవారం 04-04-2025

# సంక్షేమం పేరుతో.. దివాళా తీయిస్తే ఎలా !

సంక్షేమం పేరుతో ఉచిత పథకాలు అమలు చేయమని చెప్పిందెవరు..ఉచిత బియ్యాలు, ఉచిత పందేరాలు... 58 ఏళ్లకే పెన్షన్లు...రాజకీయ నాయకులకు జీతభత్యాలు..ఇవన్నీ ఎవరి కోసం..ప్రజలు కట్టిన పన్నులతో పాటన చేయాల్సిన నేతలు రాష్ట్రాలను దివాళా తీయించేస్తున్నారు. అభివృద్ధి అంటే పెన్షన్లు పంచడం, సన్నబియ్యం పంచడం ఇదేనా..ఇవన్నీ నిలదీయడానికి ప్రజలంతా సిద్ధం కావాలి. ఏపి కావచ్చు.. తెలంగాణ కావచ్చు....ధరల గురించి మాట్లాడరు. అభివృద్ధి గురించి మాట్లాడరు. వారి సెక్యూరిటీ, ఆకాశ హర్మ్యాలను నిర్మించుకోవడం...ప్రజల డబ్బుతో సోకులు చేసుకోవడం ఇదా పాలన అంటే..అన్నది ప్రజలంతా ఆలోచించాలి. జగన్ తన హయాంలో రాజధాని, పోలవరం నిర్మాణాలను పక్కన పెట్టారు. విశాఖ భీమిలి దగ్గర మాత్రం అద్భుత సౌధాలను నిర్మించుకున్నారు. దీనికి నాటి పాలకులు నేటికీ సమర్థించు కుంటున్నారు. ఇంతకన్నా దౌర్భాగ్యం ఉండదు. ఇలాంటి పాలకులు అవసరమా అని ఆలోచన చేయాలి. రాష్ట్రాలను అప్పుల్లో కూరుకు పోయేలా చేసి...దివాళా తీయించిన నేతలు నీతి వాక్యాలు పలుకుతున్నారు. అభివృద్ధి చేశామని గొప్పులు చెప్పుకుంటున్నారు. సకాలంలో ధాన్యం కొనుగోళ్లు చేయరు. మిర్చి పండితే కొనుగోలు చేయలేరు. విద్యుత్, వైద్యం, విద్యారంగాలను పటిషంట చేయరు. ఇవన్నీ మరచి పందేరాలు చేస్తున్న ...వీరా మన పాలకులు ..అయినందుకు సిగ్గు పడాలి. ఇక తాజాగా హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని నిస్సిగ్గుగా అమ్మాలనుకోవడం రేవంత్ ప్రభుత్వ దివాళాకోరు విధానం కాక మరోటి కాదు. పెన్షన్లు, ఉచిత బస్సు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలు ఎవరు అడిగారు. ఇవ్వడానికి డబ్బులు ఉన్నాయో లేదో ఆలోచించకుండా ఇష్టారీతిన హామీలు ఇచ్చి ఇప్పుడు భూములు, ఆస్తులు తెగనమ్మితే ఎలా. నీతులు పలుకుతున్న గత బిఆర్ఎస్ పాలకులు కూడా ఇంతకన్నా భిన్నంగా చేయలేదు. వారి హయాంలోనూ భూములు అమ్ముకున్నారు. పేదలు ఇళ్లు కొనగలిగేలా పరిస్థితులు ఉంటే మూసీ మురికిలో ఎందుకు నివసిస్తారు. మూసీ సుందరీకరణ పేరుతో వారిని నిర్వాసితులను చేయడం ఎంతవరకు సమంజసం. మూసీ సుందరీకరణ, పర్యావరణ పరిరక్షణ పేరిట పేదల ఇళ్లు కూల్చడం ఎంతవరకు సబబు. లగచర్లలో ఫార్మా పేరుతో దాడులు జరిగాయి. అభివృద్ధి పేరుతో గిరిజన తండాలపైకి వెళ్లారు. పాలకులు పక్కా రియల్ ఏజెంట్లలాగా మారితే ఇక రక్షించేదెవరన్నది గుర్తించాలి. చెప్పిన పథకాల అమలుకు, ఖజానా నింపుకోవడమే కాంగ్రెస్ నాయకులు హెచ్‌సియూ భూములను అమ్ముకుంటామంటే ఎలా! హెచ్‌సియూ భూములు అమ్మకాన్ని ఎవ్వరైనా తీవ్రంగా తప్పు పట్టాల్సిందే. హైదరాబాద్‌లో హెచ్‌సీయూ పరిసర ప్రాంతాలే కాస్త ఆక్సిజన్ ఇచ్చే ప్రాంతాలుగా ఉన్నాయి. వీటిని కూడా లేకుండా చేస్తామనే దుర్మార్గపు ఆలోచన సరికాదు. 400 ఎకరాలు అమ్మి.. రూ.30వేల కోట్లు రాబట్టుకోవాలని అధికార పార్టీ నేతలు చేస్తున్న ప్రయత్నాలు మానుకోవాలి. చ్‌సీయూ విద్యార్థుల పోరాటానికి అందరూ అండగా నిలవడం ద్వారా విలువైన భూములను కాపాడాలి. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం పాటుపడుతున్న విద్యార్థులపైన ప్రభుత్వం అణచివేతకు పాల్పడడం తగదు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ దేశంలో పేరు ప్రఖ్యాతలు సాధించుకుంది. అక్కడ చదివిన విద్యార్థులు దేశ విదేశాల్లో గొప్పగా రాణిస్తున్నారు. దేశానికి తలమానికంగా ఉన్న విద్యాసంస్థల్లో ఒకటిగా ఉంది. హైదరాబాద్ నగర భవిష్యత్తు కోసం విశ్వవిద్యాలయ భవిష్యత్తు కోసం భూముల వేలం తగదని ప్రభుత్వం పెద్దలు గుర్తించాలి. భూములు ప్రభుత్వానివే అని చెబుతున్న సిఎం, మంత్రులు వాటిని రక్షించేందుకు చర్యలు తీసుకోవాలి. వాటిని అన్యాక్రాంతం కాకుండా చూడాలి. యూనివర్సిటీ భూములపైన రాజకీయం చేస్తున్న తీరు మంచిది కాదు. బుల్డోజర్లను పెట్టి అక్కడున్న చెట్లను తొలగించి చదును చయడం సరికాదు. హైదరాబాద్‌కి ఊపిరినిచ్చే కొన్ని గ్రీన్ ప్రాంతాలలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, దాని చుట్టూ ఉన్న ప్రాంతాలే. ఇప్పటికే కొండలు, గుట్టలను మాయం చేస్తున్నారు. హైదరాబాద్లఓ ఇప్పటికే కొండలు గుట్టలు మాయం అయ్యాయి. ఎక్కడపడితే అక్కడ ఇవి ధ్వంసం చేయడం సరికాదు. వీటిని కూడా ఆపాలి. ఇలాచేస్తూ పోతే భవిష్యత్తులో ఢిల్లీ మాదిరి ఊపిరి పీల్చుకోవడమే కష్టం అయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. పర్యావరణ నష్టం ప్రభావంపై అధ్యయనం చేయాలి. ఇప్పటికే హైదరాబాద్‌లో వేల ఎకరాలు మాయం అయ్యాయి. పర్యావరణ విధ్వంసాన్ని వెంటనే ఆపాలని రేవంత్ ప్రభుత్వానికి రాజకీయపార్టీలు కూడా సూచించాయి. పచ్చదనం, జీవవైవిధ్యాన్ని నాశనం చేయడం సరికాదని పాలకులు గుర్తించాలి. నిధుల సమీకరణ కోసం ఈ తరహా చర్యలు చేపట్టడం కూడా మంచిది కాదు. ముందుగా ఉచిత పథకాలను సమీక్షించాలి. నష్టాలను తెచ్చే పథకాల్లో కోతలు విధించుకోవాలి. అప్పులకు, భేషజాలకు పోకుండా ఉన్న ఆదాయంతోనే ప్రభుత్వాన్ని నడపాలి. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోంచి బయటపడేయాలంటే అమ్మకాలు.. కాదు ఆస్తులు సృష్టించాలి. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విశ్వవిద్యాలయం భూముల అమ్మకం ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోవాలి. విద్యార్థులు, అధ్యాపకులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా ప్రభుత్వం మొండిగా ముందుకు వెళ్ళడం సరికాదు. ఇప్పటికే హైదరాబాద్‌లో శ్మశానవాటికలకు కూడా జాగా దొరకని పరిస్థితి వచ్చింది. పార్కులకు సైతం స్థలం లేక కాంక్రీట్ జంగల్‌గా మారుతోంది. హైదరాబాద్ లో కబ్జాలను గుర్తించి ముందుగా వాటిని విముక్తం చేయాలి. చెరువులు కబ్జాలను గుర్తించాలి. అందుకు హైడ్రా చేస్తున్న కృషిని మరింతగా ప్రోత్సహించాలి. హైదరాబాద్ నగరంతో పాటు చుట్టుపక్కల కబ్జాలను గుర్తించి, ఆ భూములను స్వాధీనం చేసుకోవాలి. డబ్బులను వృధా చేసే ఓట్ల పథకాలకు పాతరేసినప్పుడే రాష్ట్రం అప్పుల ఊబినుంచి బయటపడగలదు. ఇది చంద్రబాబుకైనా మరెవ్వరికైనా వర్తిస్తుంది. సంక్షేమం పేరుతో అప్పులు చేసి, పందేరాలు చేయడం ఎంతమాత్రం కాదు. ఫ్రీ పథకాలను ఇకనైనా సమీక్షించడం క్షేమకరం.

# అమెరికాలో ఉండటమా? వదిలిరావడమా?



వాషింగ్టన్:అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నూతన ఇమ్మిగ్రేషన్ పాలసీలు ప్రవేశపెట్టడంతో హెచ్1 బీ వీసాదారులు, ప్రత్యేకించి టెక్ సెక్టార్‌లో ఉంటున్న ఇమ్మిగ్రెంట్స్ తీవ్ర అనిశ్చితిని ఎదుర్కొంటున్నారు. భారతదేశం నుంచి వెళ్లి అమెరికాలో పనిచేస్తున్నవారిలో అత్యధికులు టెక్నాలజీ సెక్టార్‌లో ఉద్యోగులుగానే ఉన్నారు. వారంతా అమెరికాలోనే కొనసాగాలా? లేక తిరిగి భారత్‌కు వెళ్లిపోవాలా? అనే విషయంలో మల్లగుల్లాలు పడుతున్నారు. ఒకసారి వెళితే తిరిగి రాలేరేమోనన్న భయం కూడా వారిని వెంటాడుతున్నది. ఈ తరుణంలో అమెరికాలోని ప్రముఖ వార్తా పత్రిక వాషింగ్టన్ పోస్ట్.. ఒక ఆసక్తికర వార్తను ప్రచురించింది. టెక్ దిగ్గజ కంపెనీలైన అమెజాన్, గూగుల్, మెటా, మైక్రోసాఫ్ట్, యాపిల్ వంటి సంస్థలు తమ కంపెనీల్లో పనిచేస్తున్న హెచ్1బీ వీసాదారులు అమెరికాను వదిలి వెళ్లిపోవడాన్ని ఎంచుకోవద్దని సలహా ఇస్తున్నాయని వెల్లడించింది.అమెరికాలో హెచ్1బీ వీసాపై పనిచేస్తున్న వారిలో అత్యధికులు భారతీయులే. ఆ తర్వాతి స్థానంలో చైనా, కెనడా ఇమ్మిగ్రెంట్స్ ఉన్నారు. హెచ్1బీ వీసాదారులకు ప్రెసిడెంట్ ట్రంప్ మద్దతు పలికినప్పటికీ.. ఆయన యంత్రాంగ ఓవరాల్ ఇమ్మిగ్రేషన్ పాలసీలు ఆందోళనలను రేకెత్తిస్తున్నాయి. ఇద్దరు హెచ్1బీ వీసాదారులను ఆ పత్రిక ఇంటర్వ్యూ చేయగా.. భారత్‌కు తిరిగి వెళ్లిపోవాలని ముందు వేసుకున్న ప్లాన్‌ను క్యాన్సిల్ చేసుకున్నామని వారు తెలిపారు. ఒకసారి వెళితే తిరిగి రాలేమన్న భయంతోనే ఈ ఆలోచనను విరమించుకున్నట్టు వెల్లడించారు. మరో భారతీయ టెక్ నిపుణుడు.. తమ పిల్లల జాతీయత భవిష్యత్తు గురించి ఆందోళన చెందుతున్నట్టు తెలిపారు. తమ బిడ్డలు అమెరికా పౌరులు అవుతారా? లేక భారతీయులుగానే ఉంటారా? అన్న విషయంలో డైలమాలో ఉన్నామని చెప్పారు.'అమెరికా పౌరులు కానీ ప్రతి ఒక్కరూ ఇక్కడ ఇల్లీగల్‌గా ఉండొచ్చనే భావన ఉన్నది' అని ఒక హెచ్1బీ వీసా వర్కర్ పేర్కొన్నట్టు తెలిపింది. వీసా రెన్యూవల్స్ కోసం నిత్యం పత్రాలు పట్టుకుని తిరగాల్సి వస్తున్నదని, జాప్యం జరుగకుండా చూసుకునేందుకు ఖర్చు కూడా అదనంగా అవుతున్నదని కొందరు ఉద్యోగులు పేర్కొంటున్నారు. తమపై ఏదైనా చర్య తీసుకుంటారేమోనన్న భయం కారణంగా అనిశ్చితి నెలకొని ఉండటంతో తమ ఉద్యోగులు తగిన విధంగా పనిచేయలేకపోతున్నారని సిలికాన్ వ్యాలీలో ఒక కంపెనీ హెచ్ఆర్ ప్రొఫెషనల్ వెల్లడించారు. అమెరికా టెక్ ఇండస్ట్రీ.. దేశవిదేశల నిపుణులకు గ్లోబల్ హబ్‌గా ఉన్నది. ఇన్ఫోసిస్, కాగ్నిజంట్ వంటి కంపెనీలు అత్యధికంగా హెచ్1బీ దరఖాస్తులను కలిగి ఉన్నాయి.

## పలు జిల్లాలో వర్షాలు కురిసే అవకాశం

హైదరాబాద్,మధ్య మహారాష్ట్ర దాని పరిసర ప్రాంతాలలో సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో ఆవర్తనం కొనసాగుతోంది. మధ్య మహారాష్ట్ర దాని సమీప ప్రాంతాల్లో ఉన్న ఉపరితల ఆవర్తనం నుంచి కర్ణాటక, తమిళనాడు మీదుగా కొమరిన్ ప్రాంతం వరకు సముద్ర మట్టానికి 0.9 ఎత్తులో ద్రోణి కొనసాగుతోంది. ఇవాళ(బుధవారం) రాష్ట్రంలోని కొన్ని జిల్లాలలో అక్కడక్కడ గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు, వడగండ్లతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. బుధవారం తెలంగాణలోని ఆదిలాబాద్, కొమరం భీమ్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, మెదక్, కామారెడ్డి జిల్లాలలో గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో మోస్తరు వర్షాలు కురవనుండగా.. వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు వాతావరణ శాఖ అధికారులు. ఆవర్తనం, ద్రోణి ప్రభావం ఉన్నప్పటికీ తెలంగాణలోని కొన్ని జిల్లాలలో గరిష్ట స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.

# హైదరాబాద్‌లో భూకంపం వస్తే మిగిలేది ఆకాశహర్మ్యాల కుప్పేనా!

మయన్మార్‌లోని మాండలేలో 7.7 తీవ్రతతో భూకంపం చోటు చేసుకున్నది. దీని ప్రభావానికి అక్కడికి 1300 కిలోమీటర్ల దూరంలోని బ్యాంకాక్‌లో సైతం పెను విధ్వంసం చోటు చేసుకున్నది. వేల మంది చనిపోయారు. 1993, సెప్టెంబర్ 30 : మహారాష్ట్రలోని లాతూరులో 6.2 తీవ్రతతో భూకంపం సంభవించింది. వేల మంది ప్రాణాలను బలిగొన్నది. దీని ప్రభావంతో అక్కడికి 298 కి.మీ. దూరంలోని హైదరాబాద్ సహా తెలంగాణ అంతటా ప్రకంపనాలు వచ్చాయి. 2024, డిసెంబర్ 4 : ములుగు జిల్లాలో 5.3 తీవ్రతతో భూకంపం సంభవించింది. ఎలాంటి ప్రాణనష్టం లేకపోయినా.. హైదరాబాద్‌లో కూడా కొన్ని ప్రాంతాల్లో భూమి కంపించింది. ములుగు నుంచి హైదరాబాద్‌కు 198 కిలోమీటర్లే. ఇదే లాతూరు, ఇదే ములుగులో మాండలే తరహాలో 7.7 తీవ్రతతో భూకంపం సంభవిస్తే కూతవేటు దూరంలో ఉన్న హైదరాబాద్ పరిస్థితేంటి? ఎక్కడో 1300 కిలోమీటర్ల దూరంలోని బ్యాంకాక్ పెను విధ్వంసానికి గురైతే.. వందల కిలోమీటర్ల దూరంలోనే ఉన్న హైదరాబాద్ ఎలాంటి విపరిణామాలను ఎదుర్కొంటుంది? ప్రత్యేకించి ఒకేచోట వందల బహుళ అంతస్తుల భవనాలు, ఆకాశహర్మ్యాలు 30, 40, 50 అంతస్తులు దాటి విచ్చలవిడిగా వెలిసిన, వెలుస్తున్న చోట జరిగే విధ్వంసం తీవ్రత ఎంత? మాండలేలో భూకంపం నేపథ్యంలో భవన నిర్మాణ రంగ నిపుణులను కలవరపెడుతున్న అంశాలివి.

గచ్చిబౌలిలో ఆకాశానికి నిచ్చెనలు!

గచ్చిబౌలి ప్రాంతంలో గమనిస్తే ఆకాశానికి నిచ్చెనలు వేశారా? అన్నట్టు వందల సంఖ్యలో ఆకాశహర్మ్యాలు కనిపిస్తుంటాయి. హైదరాబాద్ నగరానికి ఉన్న జంట జలాశయాల సమీపంలోని కోకాపేట, బుద్వేల్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నానక్‌రామ్ గూడ, మంచిరేవుల, నార్సింగి తదితర ప్రాంతాల్లో దాదాపు 50 అంతస్తుల వరకూ నిర్మాణాలు కొనసాగుతున్నవీ ఉన్నాయి. వాటిని చూస్తే అమెరికాలోని సిలికాన్ వ్యాలీలో ఉన్నామా? అనే భ్రాంతి కలుగుతుంది. వీటిల్లో లక్షల మంది నివసిస్తున్నారు. వీరంతా భద్రంగానే ఉన్నారా? వీరు నివసిస్తున్న ఆకాశహర్మ్యాలు భద్రంగానే ఉన్నాయా? ఒకే ప్రాంతంలో కుప్పలుగా కట్టిన స్కై స్క్రాపర్ల బరువు కారణంగా కలిగే ఒత్తిడి భూమిపై ఎంతగా ఉన్నది? ఎక్కడో మయన్మార్‌లోని మాండలేలో భూకంపం సంభవిస్తే దానికి 1300 కిలోమీటర్ల దూరంలోని బ్యాంకాక్ తీవ్రంగా ప్రభావితమైతే.. మరి లాతూర్, ములుగు వంటి సమీప ప్రాంతాల్లో అదే స్థాయి భూకంపాలు చోటు చేసుకుంటే పరిస్థితి ఏంటి? విచ్చలవిడి కట్టడాలతో హైదరాబాద్‌కు మేలెంత? నష్టమెంత?

ఎఫ్ఎస్ఐ తొలగింపుతో యథేచ్ఛగా..

గతంలో హైదరాబాద్‌లో ఎఫ్ఎస్ఐ నిబంధనలు ఉండేవి. అంటే.. నిర్దిష్ట ప్రాంతంలో ఎన్ని అంతస్తులు కట్టాలనే దానిపై పరిమితులు ఉండేవి. కొన్నేళ్ల క్రితం వాటిని ఎత్తివేసిన తర్వాత నగరంలో, ప్రత్యేకించి గచ్చిబౌలి వంటి ఐటీ పరిశ్రమలు కొలువుదీరిన ప్రాంతంలో యథేచ్ఛగా 150కిపైగా భారీ టవర్ల నిర్మాణాలు ఉన్నాయంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. వెయ్యి మంది నివసించేందుకు అవకాశం ఉన్న చోట లక్ష మంది నివసిస్తున్నారు. ఆ టవర్లకు నీటి సరఫరాకు పాతాళ లోకానికి వేల సంఖ్యలో తవ్వుతున్న బోర్లు, అనేక అంతస్తుల సెల్లార్లు, బేస్‌మెంట్ల పేరిట తవ్విపారేస్తుండటంతో అక్కడ భూమి పుండులా మారిపోయిందనే ఆవేదనలు వ్యక్తమవుతున్నాయి. వాటి నుంచి వచ్చే వ్యర్థ జలాలను తట్టుకునే స్థాయిలో మురుగునీటి పారుదల వ్యవస్థలేక రోడ్లపై డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి. ఆయా టవర్ల నుంచి నిర్దిష్ట సమయాల్లో రాకపోకలతో రోడ్లపై ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. వీటికి తోడు ఇదే ప్రాంతం భూకంపాలు రావడానికి అవకాశం ఉన్న ప్రాంతమని భూగర్భ శాస్త్రవేత్తలు సైతం గతంలోనే పేర్కొన్నారు.

హైదరాబాద్‌లో భూకంపం రాలేదా?

హైదరాబాద్ భూకంపాలకు అతీతమైన ప్రాంతమేమీ కాదు. నగరంలో ఇప్పటి వరకూ 196 సార్లు ప్రకంపనలు వచ్చాయని నివేదికలు చెబుతున్నాయి. 2021 నుంచి లెక్కలు చూస్తే.. పదిసార్లు తక్కువ తీవ్రతతో భూకంపాలు చోటు సంభవించాయి.

ఇవీ ఆ వివరాలు..

తేదీ రిక్టర్ స్కేల్‌పై తీవ్రత

26 జనవరి 2020 ఎం. 4.5

24 ఏప్రిల్ 2020 ఎం. 4.8

11 జూలై 2021 ఎం. 4.4

11 అక్టోబర్ 2021 ఎం. 4.3



23 అక్టోబర్ 2021 ఎం. 4.0

31 అక్టోబర్ 2021 ఎం. 4.3

09 జూలై 2022 ఎం. 4.5

21 మార్చి 2024 ఎం.4.6

10 జూలై2024 ఎం.4.4

04 డిసెంబర్ 2024 ఎం.5.0

జోన్ 2లో హైదరాబాద్

హైదరాబాద్ మహానగరం తక్కువ భూకంప తీవ్రత కలిగిన ప్రాంతం (జోన్-2)గా వర్గీకరించారు. హైదరాబాద్‌కు 200 కిలోమీటర్ల దూరంలో ఉన్న ములుగు జిల్లాలో 2024 డిసెంబర్ నెలలో రిక్టర్ స్కేల్ పై 5.3 తీవ్రతతో భూకంపం వచ్చింది. దాని ప్రభావంతో హైదరాబాద్‌లో కూడా కొన్నిప్రాంతాల్లో భూమి కంపించింది. తెలంగాణ రాష్ట్రంలో గత 50 ఏళ్లలో వచ్చిన అత్యంత శక్తిమంతమైన భూకంపం ఇదే కావడం గమనార్హం. 1982లో ఉస్మాన్ సాగర్ జలాశయం సమీపంలో సూక్ష్మ భూ కంపం వచ్చింది. 2020లో ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో వచ్చిన భూ ప్రకంపనలు భయాందోళనకు గురి చేశాయి. అక్టోబర్ 1994 నుంచి నవంబర్ 2017 మధ్య, ఒక్క జూబ్లీ హిల్స్‌లోనే 979 భూకంపాలు నమోదయ్యాయి, వాటిలో అత్యధికంగా 2.8 తీవ్రతతో భూకంపం సంభవించిందని రికార్డులు చెపుతున్నాయి. 1969 ఏప్రిల్ 13న భద్రాచలం సమీపంలో భూకంపం సంభవించింది. దీని తీవ్రత 5.7. 2024, డిసెంబర్ 4న ములుగు జిల్లాలో వచ్చిన భూకంపం తీవ్రత 5.3. ములుగు, భద్రాచలం, కొత్తగూడెం, హైదరాబాద్, విజయవాడ వంటి చోట్ల దీని ప్రభావం కనిపించింది. హైదరాబాద్‌లోని బోరబండ, కార్మికనగర్, యూసఫ్‌గూడ, జూబ్లీహిల్స్ వంటిచోట్ల 2 నుండి 3 సెకన్ల పాటు స్వల్ప భూప్రకంపనలు నమోదయ్యాయి.

6.2 తీవ్రతకు కుప్పకూలిన లాతూర్

తెలంగాణ, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ ప్రాంతం గోదావరి రిఫ్ట్ జోన్‌లో ఉన్నది. ఇక్కడ టాక్టోనిక్ యాక్టివిటీ కారణంగా ఓ మోస్తరు భూకంపాలు సంభవించే ప్రదేశం. హైదరాబాద్ మహానగరానికి 298 కిలోమీటర్ల దూరంలో ఉన్న లాతూర్ భూ కంప కేంద్ర నిలయం. ఇక్కడ 1993లో వచ్చిన భూకంపంతో హైదరాబాద్ సహా తెలంగాణ అంతటా వరుస ప్రకంపనలు వచ్చాయి. నాడు లాతూర్‌లో రిక్టర్ స్కేల్‌పై 6.2 తీవ్రతతో వచ్చిన భూ కంపంతో నాడు లాతూర్ అంతా కుప్పకూలింది. 52 గ్రామాలు పూర్తిగా నాశనం అయ్యాయి. 10 వేల మంది ప్రజలు మరణించారు. 30 వేల మంది గాయపడ్డారు. రూ.130 కోట్ల ఆస్తినష్టం జరిగింది. అలాంటిది మాండలేలో వచ్చిన విధంగా 7.7 తీవ్రతతో భూ కంపం వస్తే హైదరాబాద్ పరిస్థితి ఏమిటీ? మాండలేలో భూ కంపం వస్తే 1300 కిలో మీటర్ల దూరంలో బ్యాంకాక్ ఆగమైంది. అదే హైదరాబాద్ కు అతి సమీపంలో ఉన్న లాతూర్‌లో వస్తే హైదరాబాద్ పరిస్థితి ఏమిటి? మన భవనాల భద్రత ఎంత? అన్న చర్చ జరుగుతున్నది.

ఎఫ్ఎస్ఐ నిబంధనలు పాటించాల్సిందే

భవనాల నిర్మాణంలో ఎఫ్ఎస్ఐ నిబంధనలు పాటిస్తే ప్రకృతి విపత్తులు జరిగినప్పుడు కాస్తంతనైనా భద్రత ఉంటుదని నిపుణులు అంటున్నారు. బహుళ అంతస్థుల నిర్మాణాలు చేసే బిల్డర్లు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీలు భవన నిర్మాణాల సమయంలో భూకంపాలను తట్టుకునేలా నిర్మాణాలు చేయడం లేదన్న అభిప్రాయం కూడా వ్యక్తమవుతున్నది. కొంత మంది భవన నిర్మాణదారులు భూకంపాలు తట్టుకునేలా నిర్మిస్తున్నామని చెబుతున్నా.. అది ఎంత మంది అమల్లో పెడుతున్నారన్నది ప్రశ్నార్థకమే. ప్రభుత్వమే నిర్దిష్ట పారామీటర్లు పెట్టి అనుమతులు ఇవ్వాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఇప్పటికైనా మేల్కొని ఆకాశహర్మ్యాలకు చెక్‌పెట్టాలని, లేదంటే మన పరిస్థితి కూడా ఎప్పటికైనా బ్యాంకాక్ తరహా ప్రమాదాన్ని ఎదుర్కొనాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు.

# పిల్లల మృతి కేసును ఛేదించిన పోలీసులు

హైదరాబాద్,వివాహేతర సంబంధాల కోసమే ఎంతకైనా తెగిస్తున్నారు. కట్టుకున్న భర్త, కన్న పిల్లలను సైతం చంపటానికి వెనుకాడటం లేదు. ఈ నేపథ్యంలోనే అమీన్‌పూర్ పిల్లల మృతి కేసును పోలీసులు ఛేధించారు. ముగ్గురు పిల్లల మృతి కేసులో తల్లే విలన్ అని గుర్తించారు. విషం పెట్టి కడుపున పుట్టిన ముగ్గురు పిల్లలను తల్లే పాశవికంగా అంతమొందించినట్లు తేల్చారు. వివాహేతర సంబంధం మోజులో ముగ్గురు పిల్లలను హత్య చేసిందని నిర్ధారించారు. గత నెల 27న పిల్లలకు పెరుగన్నంలో విషం పెట్టిందని.. తాను కూడా భోజనం చేసి అస్వస్థతకు గురైనట్టు నాటకం ఆడిందని పోలీసులు తేల్చారు. విచారణలో నిజం బయటపడటంతో తల్లి రజితను అరెస్ట్ చేశారు. భర్తను కూడా చంపాలని ఆమె డిసైడయ్యింది. అయితే అతను పెరుగన్నం తినకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. హైదరాబాద్ శివారు అమీన్‌పూర్‌లో జరిగిన ఈ ఘటన చాలా సంచలనం సృష్టించింది. ముందుగా భర్తను అనుమానించారు పోలీసులు. లోతైన దర్యాప్తు తర్వాత భార్య రజిత బాగోతం బయటపడింది. కొన్నాళ్ల క్రితం రజిత టెన్త్ క్లాస్‌మేట్స్ గెట్ టుగెదర్‌కు వెళ్లింది. అక్కడ ఓ స్నేహితుడితో పరిచయం వివాహేతర సంబంధానికి దారి తీసింది. ఈ సంబంధానికి పిల్లలు అడ్డొస్తున్నారనే కారణంతో వాళ్లను చంపాలని ప్లాన్ చేసింది. ఫిబ్రవరి 27 శుక్రవారం రాత్రి పిల్లలకు పెరుగన్నంలో విషం పెట్టి తినిపించింది. భర్త చెన్నయ్య ఆరోజు పెరుగు తినకుండా భోజనం ముగించాడు. తర్వాత వాటర్ ట్యాంకర్ డ్రైవింగ్ పనిపై బయటకు వెళ్లిపోయాడు. తిరిగొచ్చాక చూస్తే పిల్లలు విగతజీవులుగా పడి ఉన్నారు. ముగ్గురు పిల్లలు ప్రాణాలు కోల్పోయారు. 12 ఏళ్ల సాయికృష్ణ, 10 ఏళ్ల మధు ప్రియ, 8 ఏళ్ల గౌతమ్ మృతితో తీవ్ర విషాదం నెలకొంది. ఎందుకిలా జరిగిందో తనకు తెలియదని, తాను కూడా తీవ్ర అస్వస్థతకు గురయ్యానని రజిత చెప్పడంతో ఆమెను ఆస్పత్రిలో చేర్పించాడు భర్త. చివరికి విచారణలో ప్రియుడితో కలిసి రజిత చేసిన ఘోరం బయటపడింది. రజితతోపాటు ఆమె ప్రియుడూ ఇప్పుడు పోలీసుల అదుపులో ఉన్నారు. వివాహేతర సంబంధం మోజులో పడి కడుపున పుట్టిన బిడ్డలను చంపుకోవటంపై స్థానికులు మండిపడుతున్నారు. ఆమెకు కఠిన శిక్ష వేయాలని కోరుతున్నారు.

# తక్కువకాలంలోనే రేవంత్‌పై వ్యతిరేకత

హైదరాబాద్, సీఎం రేవంత్ పాలన ఎవరికి అర్థం కావడం లేదని.. ఇంత తక్కువ కాలంలో ప్రజావ్యతిరేకత కూడగట్టుకున్న సీఎం ఆయనే అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని నడపలేని స్థితిలో ఉన్నారని కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి దుశ్చర్య వల్ల హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ పడిపోయింది కాబట్టి 400 ఎకరాల భూమిని విక్రయించాలని నిర్ణయించారు అని ఆమె అన్నారు. బుధవారం ఆమె మీడియాలో మాట్లాడుతూ హైదరాబాద్ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా 400 ఎకరాల భూమిని కాపాడింది బీఆర్ఎస్ ప్రభుత్వం అని ఆమె పేర్కొన్నారు. ఆ భూముల పరిరక్షణ కోసం కేసీఆర్ నిర్దేశం మేరకు న్యాయవాదులు కోర్టులో గట్టిగా వాదనలు వినిపించారన్నారు. ఇది యూనివర్సిటీ భూమి అని ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్ళవద్దన్న ఉద్దేశంతో బీఆర్ఎస్ ప్రభుత్వం న్యాయ పోరాటం చేసిందని గుర్తుచేశారు. యూనివర్సిటీ నుంచి తీసుకున్న భూమిని యూనివర్సిటీకే ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. 397 ఎకరాలను ఇతర చోట యూనివర్సిటీకి ఇచ్చామని ప్రభుత్వం వితండవాదం చేస్తుందని మండిపడ్డారు. పరిశ్రమల ఏర్పాటు, భూముల విక్రయం ఆ 397 ఎకరాల్లో చేసుకోవచ్చు కదా..? ప్రభుత్వం పర్యావరణం, ప్రకృతి కోణంలో కూడా ఆలోచించాలి అని కవిత సూచించారు. ఇప్పటికే కాంక్రీట్ జంగిల్ లాగా మారిన గచ్చిబౌలి ప్రాంతంలో ఈ 400 ఎకరాల్లో కూడా పెద్ద ఎత్తున కంపెనీలు ఏర్పాటు అయితే వాతావరణంపై ఎంత ఒత్తిడి పెరుగుతుందో ఆలోచించాలని కోరారు. బీఆర్ఎస్ హయాంలో మై హోమ్ విహంగ నిర్మాణానికి భూములు కేటాయించామనడంలో వాస్తవం లేదన్నారు. మై హోమ్ విహంగా ప్రభుత్వ భూముల్లో నిర్మించినట్లయితే సీఎం రేవంత్ రెడ్డి బుల్డోజర్లను పంపించాలని అన్నారు.

# ఆంధ్రలో లొలి బర్డ్‌ఫ్లూ మరణం

పల్నాడు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తొలి బర్డ్ ఫ్లూ మరణం సంభవించింది. పల్నాడు జిల్లా నరసరావుపేటకి చెందిన రెండేళ్ల చిన్నారి బర్డ్ ఫ్లూ వైరస్ తో మృతి చెందింది. పచ్చి కోడి మాంసం తినడం వల్ల బర్డ్ ఫ్లూ సోకి మరణించిందని ఎయిమ్స్ వైద్యులు ధృవీకరించారు. గత నెల 4వ తేదీన జ్వరం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులతో మంగళగిరి ఎయిమ్స్‌లో చిన్నారిని జాయిన్ చేశారు. చిన్నారి మృతి చెందినట్లు డాక్టర్లు ప్రకటించారు. అయితే, చికిత్స అందించే సమయంలో చిన్నారి గొంతు, ముక్కు నుంచి స్వాబ్ శాంపిల్స్ సేకరించి పరీక్షలకు పంపించారు. నివేదిక అనుమానంగా రావడంతో పూణేలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ ల్యాబ్ కు శాంపిల్స్ పంపారు వైద్యులు. అయితే, చిన్నారికి హెచ్5 ఎన్1 వైరస్ గా నిర్ధారణ అయింది. బర్డ్ ఫ్లూ మృతిగా తేలడంతో వైద్యారోగ్య శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. బర్డ్ ఫ్లూ తో మృతి చెందిన చిన్నారి కుటుంబ సభ్యుల నుంచి శ్వాబ్ శాంపిల్స్ డాక్టర్లు సేకరించారు. ముందు జాగ్రత్తగా మరిన్ని వైద్య పరీక్షల కోసం శాంపిల్స్ తీసుకున్నారు. శ్వాబ్ శాంపిల్స్ ను ఎయిమ్స్, పూణే వైరాలజీ ల్యాబ్ కు అధికారులు పంపనున్నారు. చుట్టుపక్కల ఎవరూ జ్వరంతో బాధపడడం లేదని గుర్తించారు. చిన్నారి కుటు-ంబం నివాసం ఉండే ఇంటికి కిలోమీటరు దూరంలో మాంసం దుకాణం నిర్వహిస్తున్నట్లు-వైద్యాధికారులు గుర్తించారు. కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మార్చ్ 4న పాపకి జ్వరం రావడంతో నరసరావుపేట ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించాం.. పరిస్థితి విషమంగా ఉండటంతో మంగళగిరి ఎయిమ్స్ లో జాయిన్ చేశారు.. 10 రోజుల చికిత్స తర్వాత పాప చనిపోవడం జరిగింది.. వైద్యులకు అనుమానం వచ్చి పూణే ల్యాబ్ కి రక్త నమూనాలు పంపించారు. నిన్న వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఇంటికి వచ్చి మీ పాప బర్డ్ ఫ్లూ వ్యాధితో చనిపోయింది అని చిన్నారి పెద్దనాన్న చెప్పారు.

## అడవుల్లో వణ్య ప్రాణాలు ఘోష వినపడటం లేదా..?

హైదరాబాద్,ఎంతమంది మేధావులు, విద్యావంతులు హెచ్చరిస్తున్నా హెచ్‌సీయూ భూములను లాక్కుకుంటున్నారని.. ఇది ఫలితం రేవంత్‌రెడ్డి తప్పక అనుభవిస్తాడని ఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. హెచ్‌సీయూ బయో డైవర్సిటీ పార్క్ విధ్వంసం, భూముల కుంభకోణంలో కాంగ్రెస్ గుంట నక్కల ముఠాపై వెంటనే సుమోటోగా కింది కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972లోని సెక్షన్ 29, అటవీ సంరక్షణ చట్టం 1980లోని సెక్షన్ 2, తెలంగాణ వాల్టా చట్టం 2002లోని సెక్షన్ 35 కింద కేసులు నమోదు చేయాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, అతనికి సహకరిస్తున్న మంత్రులందరిని వెంటనే అరెస్టు చేసి జైలుకు పంపాలి. అప్పుడే తెలంగాణ సురక్షితంగా ఉంటుంది అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు.

# దయచేసి ఆ భూములను కాపాడండి

హైదరాబాద్,కేంద్రీయ విశ్వవిద్యాలయం సమీపంలోని 400 ఎకరాల భూములపై హెచ్‌సీయూ, తెలంగాణ ప్రభుత్వం మధ్య వివాదం రోజు రోజుకు ముదురుతోంది. ఆ భూముల్లో ఎన్నో వన్యప్రాణులు జీవిస్తున్నాయి. అక్కడి భూమిలోని చెట్ల నరికివేతను ఆపాలని విద్యార్థులు గత కొద్ది రోజులుగా ఆందోళన చేస్తున్నారు. అలాగే మరోవైపు జంతువులు, పర్యావరణానికి ప్రమాదం తేవద్దంటూ పలువురు టాలీవుడ్ సెలబ్రిటీలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా విద్యార్థులకు మద్దతు తెలుపుతూ సోషల్ మీడియా వేదికగా పోస్ట్ లు చేస్తున్నారు. తాజాగా ఈ వివాదంపై సినీనటి రేణుదేశాయ్ స్పందిస్తూ ' తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి హృదయపూర్వకంగా చేస్తున్న ఓ విన్నపం. నాకు రెండు రోజుల క్రితం [illegible] భూముల వ్యవహారం గురించి తెలిసింది. అందుకు సంబంధించి కొన్ని విషయాలు కనుకున్నాను. రేవంత్ రెడ్డి గారు మీకు ఒక తల్లిగా రిక్వెస్ట్ చేస్తున్నాను, నాకు ఇప్పుడు 44సంవత్సరాలు రేపో మాపో చనిపోతాను. కానీ నా పిల్లలు అలాగే మన అందరి పిల్లలకు ఆక్సిజన్ అలాగే త్రాగునీరు కావాలి. అవును మాకు అభివృద్ధి కూడా కావాలి, మాకు ఐటి పార్క్స్, భారీ భవనాలు, వరల్డ్ క్లాస్ సదుపాయాలు కావాలి. కానీ ఈ 400 ఎకరాల ప్రకృతిని, ఫారెస్ట్ ను ధ్వంసం చేయకుండా ఆపడానికి మీకు ఏదైనా అవకాశం ఉంటే వెంటనే ఆపేయండి. మీరు పరిపాలిస్తున్నరాష్ట్ర సిటిజన్‌గా అడుగుతున్నా ఏదో ఒకటి చేయండి. మన దగ్గర ఎన్నో ఇతర భూములు ఉన్నాయి. మీరందరూ నాకంటే ఎంతో సీనియర్స్. మీకు నాకంటే ఎంతో అనుభవం ఉంది. ఒక తల్లిగా రిక్వెస్ట్ చేస్తున్నాను. ఇందులో నా స్వార్థం లేదు. ప్లీజ్ ఒకసారి ఆలోచించండి. గతంలో జరిగిన అభివృద్ధి వలనే ఈ రోజు మనం ఇక్కడ ఉన్నాం. కానీ ఆ 400 ఎకరాలను దయచేసి వదిలేయండి. ఒక తల్లిగా అభ్యర్థిస్తున్నాను సదరు అధికారులు ఈ విషయంలో మరోసారి ఆలోచించండి. ఈ నిర్ణయాన్నివెనక్కి తీసుకుంటే మీకు ఎప్పటికీ రుణపడి ఉంటాను' అని విన్నవిస్తూ రేణుదేశాయ్ వీడియో రిలీజ్ చేసారు.

# ఫ్యామిలీ రాజకీయం...

హైదరాబాద్,వైఎస్ షర్మిల.. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తెగా, జగన్ సోదరిగా రాజకీయంగా బాగా పాపులర్ అయ్యారు. పదవుల కంటే పాదయాత్రలతో పాపులర్ అయిన వైఎస్ కుమార్తెకు రాజకీయంగా ఇప్పటి వరకూ ఒరిగిందేమీ లేదు. ఎన్నికల సమయంలో చెల్లి సేవలను వాడుకున్న జగన్ అధికారంలోకి రాగానే ఆమెను కూరలో కరివేపాకులా పక్కన పెట్టేశారు. దాంతో షర్మిల వైఎస్ఆర్‌టీపీ అంటూ తెలంగాణలో పార్టీ పెట్టి సుదీర్ఘకాలం పాదయాత్రలు చేశారు. అయితే సక్సెస్ మాత్రం కాలేకపోయారు. దాంతో తన పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేశారు. అది జరిగిన వారంలోనే ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే ఆమెకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఏపీలో కాంగ్రెస్ పునరుజ్జీవం బాధ్యతలను షర్మిల భుజాలపై పెట్టి పీసీసీ ప్రెసిడెంట్‌ని చేశారు. ఆ పదవి కట్టబెట్టక ముందు నుంచే షర్మిలకు కాంగ్రెస్ మార్కు రాజకీయం ఎలా ఉంటుందో తెలిసి వచ్చింది. ఆమెను పీసీసీ ప్రెసిడెంట్ చేయవద్దని ముందు నుంచే అడ్డు పడే ప్రయత్నం చేశారు కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ హర్షకుమార్. అయితే ఆ మాజీ ఎంపీ విన్నపాన్ని కాంగ్రెస్ హైకమాండ్ లైట్ తీసుకుంది. ఆ క్రమంలో హర్షకుమార్ కాంగ్రెస్‌కు రిజైన్ చేస్తారన్న ప్రచారం కూడా జరిగింది. మరెక్కడా ఓపెనింగ్ లేదేమో ఆ సీనియర్ నేత కాంగ్రెస్ చూరే పట్టుకుని వేలాడుతున్నారు.వైఎస్ షర్మిలకు ఏపీ కాంగ్రెస్ బాధ్యతలు అప్పగించవద్దని హైకమాండ్‌ను కోరిన హర్షకుమార్, ఆమెకు కావాలంటే జాతీయ స్థాయి పదవి ఇవ్వండని ఉచిత సలహా కూడా ఇచ్చారు. తెలంగాణ బిడ్డ అని చెప్పుకుని తిరిగిన షర్మిల.. ఆంధ్రప్రదేశ్‌లో ఎలా చెల్లుబాటు అవుతుందని హర్షకుమార్ ప్రశ్నించారు. జగన్, షర్మిల ఇద్దరు ఒకటేనని ఎద్దేవా చేశారు. పెళ్లి కార్డు ఇచ్చేందుకు వెళ్లి షర్మిల తన అన్నతో అరగంటసేపు మంతనాలు జరపాల్సిన అవసరం ఏమొచ్చిందని కొత్తకొత్త డౌట్లు కూడా అప్పట్లో రెయిజ్ చేశారు. జగన్‌కు మోడీతో, షర్మిలకు సోనియాతో లింకు పెట్టేసి కేంద్రంలో రేపు ఏ ప్రభుత్వం వచ్చినా, తాము సేఫ్‌గా ఉండాలనేది జగన్, షర్మిల ఉద్దేశమని మండిపడ్డారు హర్ష కుమార్.అలాంటి హర్షకుమార్ చాపక్రింద నీరులా తాడేపల్లి కోటరీతో చేతులు కలిపారా అనే సందేహాలు ఇప్పుడు వ్యక్తం అవుతున్నాయి. తనను టార్గెట్ చేస్తున్న షర్మిలకు చెక్ పెట్టడంతో పాటు కూటమి సర్కారును ఇబ్బందుల్లో పెట్టడానికి జగన్ టీమ్ హర్షకుమార్ దళిత కార్డుని వాడుకోవడానికి స్కెచ్ గీస్తోందంట. కాంగ్రెస్ రక్తాన్ని వంటబట్టించుకున్న వైఎస్ ఫ్యామిలీ రాజారెడ్డి రాజ్యాంగాన్ని నడిపిస్తున్నదన్న ఆరోపణలున్నాయి. తమ రాజకీయ అవసరాల కోసం ఇంటాబయటా ఎవర్నైనా టార్గెట్ చేస్తారన్న టాక్ ఉంది. 1989లో వంగవీటి రంగా హత్య కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి దోహదపడింది. సీఎంను మార్చడానికి 1990లో హైదరాబాద్ మత కలహాలూ ఆ పార్టీ సృష్టేనన్న ఆరోపణలు ఉన్నాయి. ఇక 1999లో వరుసగా రెండో సారి ఓడిపోగానే చెన్నారెడ్డి తెలంగాణా అంటూ విభజన రాగం ఎత్తుకుని హడావుడి చేశారు. 2009లో వైఎస్ మరణం తర్వాత తన తండ్రిని రిలయన్స్ వాళ్ళు చంపారని జగన్ అల్లర్లు సృష్టించారు. అదే జగన్ తాను అధికారంలో ఉన్నప్పుడు ముఖేష్ అంబానీకి తన తాడేపల్లి ప్యాలెస్‌లో రాజమర్యాదలు చేశారు. వైసీపీ కోటాలో అంబానీ టీమ్ మెంబర్‌కి రాజ్యసభ సభ్యత్వం కూడా కట్టబెట్టారు. 2015లో అప్పటి కూటమి సర్కారుని బదనాం చేయడానికి తుని ట్రైన్ తగల బెట్టించడానికి ముద్రగడను ముందు పెట్టి పావులు కదిపింది వైసీపీనే అన్న విమర్శలున్నాయి. ఇక అధికారంలోకి రావడానికి 2018లో కోడి కత్తి డ్రామా, 2019 ఎన్నికల ముందు సొంత బాబాయ్‌పై గొడ్డలి వేటు, అధికారంలోకి రాగానే మూడు రాజధానుల చిచ్చు, మొన్న ఎన్నికల ముందు పేదలు వర్సెస్ పెత్తందార్లు అంటూ నాటకం.. తాజాగా పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణాన్ని అడ్డంపెట్టుకుని రాజకీయం జగన్ పొలిటికల్ డ్రామాలకు పరాకాష్టగా నిలుస్తున్నాయి.ఎవరు అవునన్నా కాదన్నా కులం.. మతం.. ప్రాంతాలను అడ్డు పెట్టుకుని, శవ రాజకీయాలు చేస్తూ ఆ పునాదుల పైనే, వైఎస్ ఫ్యామిలీ ఎదిగి ందంటారు. అప్పుడు అయ్యా.. ఇప్పుడు కొడుకు.. తమ రాజకీయ ఎదుగుదల కోసం రాజారెడ్డి రాజ్యాంగాన్ని నడిపిస్తున్నారనేది కాదనలేని వాస్తవం. ఇన్ని ఘటనలు కళ్ళ ముందు జరుగుతూ, రాష్ట్రం నష్టపోతున్నా, తెలుగుదేశం మీద ద్వేషంతోనో, కులం, మతం, ప్రాంతం మీద ఉండే ఉన్మాద అభిమానంతోనో, వాళ్ళని ఇంకా నమ్మే వాళ్ళు ఉండటం ఈ తెలుగు జాతి దౌర్భాగ్యమనే చెప్పాలి. లేకపోతే హైదరాబాద్ టూ బెజవాడ,రాజమండ్రి టూ వీలర్ ప్రయాణం చేస్తూ దురదృష్టవశాత్తు మరణించిన పాస్టర్ ప్రవీణ్ మృతిని కూడా రాజకీయం చేయడం ఏంటి?

## ముగిసిన పరీక్షలు...

హైదరాబాద్,విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే పదో తరగతి పబ్లిక్ పరీక్షలు బుధవారంతో ముగిశాయి.టెన్త్ పరీక్షల కోసం 5,09,403 మంది రిజిస్టర్ చేసుకోగా.. మొత్తం 2,650 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు. మార్చి 21 నుంచి ఏప్రిల్ 2 వరకు న్విహించిన ఈ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. నేడు సోషల్ స్టడీస్ పరీక్షతో పది పరీక్షలు ముగియడంతో విద్యార్థులు కేరింతలు కొడుతూ సందడి చేశారు. కాగా, పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాలు ఈ నెల చివరివారంలో విడుదలకానున్నాయి. ఓరియంటల్ సైన్స్‌కు సంబంధించిన రెండు పరీక్షలు ఈ నెల 3, 4 తేదీల్లో జరుగుతాయి. వాటికి కొద్ది మంది మాత్రమే హాజరవుతారని అధికారులు తెలిపారు.

# ఇంకాస్త శుద్ధి చేస్తే చాలు.. అర డజన్ అణుబాంబులు!

సెంట్రల్ డెస్క్:అమెరికాతో చర్చలకు ఇరాన్ రాని పక్షంలో.. ఒకవేళ మంతనాలకు ఇరాన్ వచ్చినా చర్చలు విఫలమయ్యే పక్షంలో.. అమెరికా, ఇజ్రాయెల్ దాడులు జరిపేందుకు ఇరాన్ భూభాగంపై లక్ష్యాలుగా ఎంచుకునే మూడు కీలక అణు స్థావరాలు.. నతాంజ్, ఫర్డో, ఇస్ఫహాన్. ఒక చోట అని కాకుండా ఇరాన్ గడ్డపై పలు ప్రాంతాల్లో అణు కార్యక్రమం కొనసాగుతోంది. కొన్ని దశాబ్దాలుగా ఇజ్రాయెల్ నుంచి వైమానిక దాడుల ముప్పు పొంచివున్న నేపథ్యంలో రక్షణ కోసం కొన్ని అణు స్థావరాలను భూగర్భంలో ఇరాన్ నిర్మించుకుంది. అంతర్జాతీయ ఆంక్షల నుంచి ఉపశమనం కోసం ఇరాన్ 2015లో పీ5 (పర్మినెంట్5/ఐరాసలో శాశ్వత సభ్యత్వం గల) దేశాలతో ఒక ఒప్పందం కుదుర్చుకుంది. దాని ప్రకారం అణు కార్యక్రమాన్ని చాలావరకు నిలిపివేసేందుకు ఇరాన్ ఒప్పుకుంది. అంతేకాకుండా తమ అణు స్థావరాల్లో అంతర్జాతీయ తనిఖీలను అనుమతించేందుకు అంగీకరించింది. ఒప్పందం అమల్లో ఉన్నా ఇరాన్ అణు కార్యక్రమానికి బ్రేక్ పడలేదన్న కారణంతో ట్రంప్ తొలి హయాంలో 2018లో ఈ ఒప్పందం నుంచి అమెరికా వైదొలగింది. ఇదే అదనుగా ఇరాన్ కూడా తమ అణు కార్యక్రమంపై ఆయా దేశాలు విధించిన ఆంక్షలను ఆ మరుసటి ఏడాది నుంచి విస్మరించడం ఆరంభించింది. అలా ఒప్పందం విచ్ఛిన్నమవడంతో యురేనియం శుద్ధి కార్యక్రమాన్ని ఇరాన్ విస్తరించింది.

భారీ అణుశక్తి..

2015 నాటి ఒప్పందం అమలైతే ఇరాన్ అణుబాంబు తయారీకి కావాల్సిన వెపన్స్ గ్రేడ్ యురేనియం ఉత్పత్తికి కనీసం సంవత్సర కాలం పట్టేది. ఎప్పుడైతే ఒప్పందం విఫలమైందో ఆ వెంటనే యురేనియం శుద్ధిని ఇరాన్ వేగవంతం చేసింది. ఫలితంగా వెపన్స్ గ్రేడ్ యురేనియం ఉత్పత్తి కాలాన్ని ఏడాది నుంచి కొన్ని రోజులు లేదా కొన్ని వారాల వ్యవధికి ఇరాన్ గణనీయంగా తగ్గించుకోగలిగింది. ఇరాన్ ప్రస్తుతం రెండు ప్రదేశాల్లో యురేనియంను 60% ఫిజైల్ ప్యూరిటీ వరకు శుద్ధి చేస్తోంది. దీని అర్థం 90% వెపన్స్ గ్రేడ్ యురేనియం ఉత్పత్తికి ఇరాన్ చేరువైనట్టే. శుద్ధితో యురేనియం స్వచ్ఛత పెరిగేకొద్దీ కేంద్రక విచ్ఛిత్తి (విస్ఫోటన) సామర్థ్యం అధికమవుతుంది. సైద్ధాంతికంగా చూస్తే.. యురేనియం శుద్ధిని మరింత కొనసాగిస్తే అంతర్జాతీయ అణుశక్తి సంస్థ లెక్కల్లో చెప్పాలంటే.. ఇప్పుడు ఇరాన్ దగ్గరున్న యురేనియంతో ఆరు అణుబాంబులు రెడీ అవుతాయి!.

నతాంజ్.. భూగర్భంలో మూడంతస్తులు!

రాజధాని టెహ్రాన్ నగరానికి దక్షిణంగా నతాంజ్ వద్ద భూగర్భంలో ఒకటి (ఫ్యూయెల్ ఎన్రిచ్మెంట్ ప్లాంట్), భూమి ఉపరితలంపై ఒకటి (పైలట్ ఫ్యూయెల్ ఎన్రిచ్మెంట్ ప్లాంట్) చొప్పున రెండు యురేనియం శుద్ధి ప్లాంట్లు ఉన్నాయి. వీటిలో భూగర్భ ప్లాంటులో ప్రస్తుతం 16 వేల సెంట్రీఫ్యూజెస్ ఉండగా 13 వేల సెంట్రీఫ్యూజెస్ పనిచేస్తున్నాయి. ఇవి యురేనియంను 5% స్వచ్ఛత వరకు శుద్ధి చేస్తున్నాయి. భూగర్భంలో మూడు అంతస్తుల్లో ఈ ప్లాంట్ ఉంది. ఇజ్రాయెల్ వైమానిక దాడులు ఈ భూగర్భ స్థావరాన్ని ఎంతవరకు నాశనం చేయగలవనేది ప్రశ్నార్థకం. ఇక భూ ఉపరితలంపై ఉన్న ప్లాంటులో వందల సెంట్రీఫ్యూజెస్



మాత్రమే ఉన్నప్పటికీ 60% స్వచ్ఛత వరకు యురేనియంను ఇరాన్ శుద్ధి చేస్తోంది.

ఏమిటీ సెంట్రీఫ్యూజెస్?

యురేనియం శుద్ధి ప్రక్రియలో సెంట్రీఫ్యూజెస్ పాత్ర కీలకం. సహజ యురేనియంలో యురేనియం-238 అధికంగా, యురేనియం-235 స్వల్పంగా (0.7%) ఉంటాయి. అణు ఇంధనం తయారీకి ఎక్కువ గాఢతతో కూడిన యురేనియం-235 కావాలి. యురేనియం-238 నుంచి యురేనియం-235ను వేరుచేయడానికి అపకేంద్ర బలాన్ని సెంట్రీఫ్యూజెస్ ఉపయోగించుకుంటాయి. సెంట్రీఫ్యూజెస్ నిమిషానికి 50 వేల రౌండ్లు తిరుగుతాయి. ఈ ప్రక్రియలో భార అణువులు కేంద్రానికి దూరంగా తోసివేయబడితే, తేలికపాటి అణువులు కేంద్రానికి దగ్గరగా వస్తాయి. యురేనియంను వాయువు (యూఎఫ్6)గా మార్చి వేగంగా తిరిగే సిలిండర్ల (సెంట్రీఫ్యూజెస్)లోకి పంపుతారు. అధిక సాంద్రతతో కూడిన యురేనియం-238 గల భార యూఎఫ్6 అణువులు ఆ సిలిండర్ల వెలుపలి అంచుల వద్దకు, అల్ప సాంద్రతతో కూడిన యురేనియం-235 గల తేలికపాటి యూఎఫ్6 అణువులు కేంద్రం వద్దకు చేరతాయి. అలా యురేనియం-235ను వేరుచేసి తర్వాత దశకు పంపుతారు. బాగా శుద్ధి అయిన (హైలీ ఎన్రిచ్డ్) యురేనియంను అణ్వాయుధాల తయారీలోనూ, అల్ప శుద్ధి (లో ఎన్రిచ్డ్) యురేనియంను అణు రియాక్టర్లలో వినియోగిస్తారు.

ఫర్డో.. పర్వతగర్భంలో!

భద్రత పరంగా నతాంజ్ భూగర్భ ప్లాంటు కంటే ఫర్డోలోని యురేనియం శుద్ధి కేంద్రం ఉత్తమమైనది. ఎందుకంటే దీన్ని పర్వతాన్ని తొలిచి నిర్మించారు. ఇక్కడ రెండు వేల దాకా సెంట్రీఫ్యూజెస్ పనిచేస్తున్నాయి. వీటిలో ఎక్కువగా మూడో తరానికి చెందిన అత్యాధునిక ఐఆర్-6 సెంట్రీఫ్యూజ్ యంత్రాలను వినియోగిస్తుండటం విశేషం.

ఇస్ఫహాన్.. శుద్ధి చేసిన యురేనియం నిల్వ!

దేశంలో రెండో అతి పెద్ద నగరం ఇస్ఫహాన్. ఇరాన్ ఇక్కడ భారీ న్యూక్లియర్ టెక్నాలజీ కేంద్రాన్ని నెలకొల్పింది. ఫ్యూయెల్ ప్లేట్ ఫ్యాబ్రికేషన్ ప్లాంట్, యురేనియం కన్వర్షన్ ఫెసిలిటీ ఉన్నాయి. ఈ ఫెసిలిటీలో యురేనియంను 'యురేనియం హెక్సాఫ్లోరైడ్ (యూఎఫ్6)గా మార్చి సెంట్రీఫ్యూజెస్ యంత్రాల్లోకి పంపుతారు. శుద్ధి చేసిన యురేనియంను ఇరాన్ ఇక్కడే నిల్వ చేస్తుంది.

# ఇకనైనా అరాచకం ఆగేనా!



లక్నో:రాచరికాల్లో అధికారానికీ, దర్పానికీ, దానిద్వారా లభించే న్యాయానికీ రాజదండం చిహ్నం. ఈమధ్యకాలంలో బుల్‌డోజర్ అలాంటి పాత్ర పోషిస్తున్న వైనం కనబడుతోంది. ఉత్తరప్రదేశ్‌లో యోగి ఆదిత్యనాథ్ పాలన మొదలయ్యాక బుల్‌డోజర్ అర్థం, దాని పరమార్థం మారిపోయాయి. ఆ రాష్ట్రాన్ని చూసి మరికొన్ని రాష్ట్రాలు వాతలు పెట్టుకోవటం కూడా మొదలైంది. ఈ నేపథ్యంలో 2021 మార్చిలో ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో అమానవీయంగా, చట్టవిరుద్ధంగా ఆవాసాలను కూల్చేసిన అధికారగణంపై మంగళవారం సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేయటంతోపాటు, ఇళ్లు కోల్పోయిన ఆరుగురు పిటిషనర్లకూ ఆరువారాల్లో రూ. 10 లక్షల చొప్పున పరిహారం చెల్లించాలని ఆదేశించింది. అంతేకాదు... ఈ ఉదంతం తమ అంతరాత్మను తీవ్రంగా కలవరపరిచిందని ధర్మాసనం తెలియజేసింది. అధికారమంటే ఇష్టానుసారం ఏదైనా చేయడానికి దొరికిన లైసెన్స్‌గా భావించే సంస్కృతి దేశంలో ముదిరిపోయింది. ఒక్క యూపీలోనేకాదు... మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరాఖండ్, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్ వగైరాల్లో ఇలాంటి ఉదంతాలు చోటుచేసుకున్న తీరు గమనిస్తే ఇదో అంటువ్యాధిగా మారిందన్న అభిప్రాయం కలుగుతుంది. ఏదైనా కేసులో నిందితులుగా ఉన్నా లేదా శిక్షపడినా... అధికార పక్షానికి అనుకూలంగా లేకపోయినా అలాంటివారి ఇళ్లూ, దుకాణాలూ కూల్చేయడానికి బుల్‌డోజర్‌లు అత్యుత్సాహంతో ఉరుకుతున్న తీరు ఆశ్చర్యపరుస్తోంది. నిర్మాణ నిబంధనల్ని తీవ్రంగా ఉల్లంఘించారని తేలినా, ప్రభుత్వ భూమినో, మరొకరి భూమినో దురా క్రమించి కట్టారని తేలినా అలాంటివాటిని కూల్చేయటాన్ని ఎవరూ తప్పుబట్టరు. కానీ అందుకొక విధానం ఉండాలి. చట్ట నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలి. తప్పు చేశారని ఆరోపణ లొచ్చినవారికి తగిన నోటీసులిచ్చి వారి సంజాయిషీ కోరాలి. సంతృప్తి చెందనట్టయితే ఆక్రమణ దారులకు హేతుబద్ధమైన వ్యవధినిచ్చి కూల్చివేత ప్రక్రియ ప్రారంభించాలి. ఇప్పుడు సుప్రీంకోర్టు విచారిస్తున్న కేసు సంగతే తీసుకుంటే 2021 మార్చి 1న మొదటిసారి అక్కడ నివాసముంటున్నవారికి నోటీసులు వచ్చాయి. వారికి అంతకు దాదాపు మూణ్ణెల్ల ముందే... అంటే జనవరి 8న నోటీసులిచ్చినట్టు, అందులో ఆ నెల 27లోగా ఎవరికివారు సొంత ఖర్చులతో ఇళ్లు కూల్చేయాలని ఆదేశించినట్టు ఉంది. దానికి స్పందన రాకపోవటంతో తాజాగా నోటీసులు జారీచేశామని అందులో పేర్కొన్నారు. మరో ఆరు రోజుల్లో బుల్‌డోజర్‌లతో వచ్చి ఇళ్లు కూల్చేశారు. తొలుత నోటీసులు వ్యక్తిగతంగా ఇవ్వటానికి చేసిన ప్రయత్నం విఫలం కావటంతో ఇళ్ల దగ్గర అతికించామన్న ప్రభుత్వ వాదనను న్యాయమూర్తులు జస్టిస్ అభయ్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భూయాన్ లతో కూడిన బెంచ్ విశ్వసించలేదు. పిటిషనర్లకు సహేతుకమైన వ్యవధినిచ్చిన దాఖలా కనబడటం లేదని, ఇది పౌరులకు రాజ్యాంగంలోని 21వ అధికరణ ద్వారా సమకూరిన ఆవాస హక్కును ఉల్లంఘించటమేనని తేల్చిచెప్పింది. ఈ తీర్పు అనేకవిధాల ఎన్నదగినది. పిటిషనర్లకు ఆ స్థలంపై చట్టబద్ధమైన హక్కుందా లేదా అన్న అంశంలోకి ధర్మాసనం పోలేదు. దానిపై వారు విడిగా న్యాయస్థానాల్లో తేల్చుకోవాల్సిందే! 2023 ఏప్రిల్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించిన రాజకీయ నాయకుడు, పలు కేసుల్లో నింది తుడైన అతీఖ్ అహ్మద్ అక్రమంగా ఆక్రమించుకున్న భూమిలో ఈ ఇళ్లున్నాయని ప్రభుత్వం చెబుతోంది. అయితే ఎన్నడో 1906లో అప్పటి అలహాబాద్ జిల్లా కలెక్టర్ షకీర్ అహ్మద్ అనే వ్యక్తికి 30 ఏళ్లకు లీజుకిచ్చి మరో రెండు దఫాలు పొడిగించుకునే వీలు కల్పించారని రికార్డులు చెబు తున్నాయి. 1960లో జిల్లా మేజిస్ట్రేట్ అనుమతితో షకీర్ దాని హక్కుల్ని వేరేవారికి బదలాయించాడు. ఆ తర్వాత క్రమంలో అది మరికొందరి చేతులు మారింది. చివరకు ప్రస్తుత పిటిషనర్లు దాన్ని కొనుగోలు చేశారు. ప్రభుత్వం వాదిస్తున్నట్టు ఆ కొనుగోలు చెల్లకపోవచ్చు. అది ప్రజా ప్రయోజనం కోసం వినియోగించాల్సిన భూమే కావొచ్చు. అంతమాత్రాన నిబంధనలకు తిలోదకాలిచ్చి ఇళ్లు కూల్చటం సరైన చర్య కాదు. సుప్రీంకోర్టు తీర్పు దీన్ని తేటతెల్లం చేసింది.ఈ సందర్భంగా వేరేచోట బుల్‌డోజర్ కూల్చివేతలు సాగిస్తుండగా ఒకటో తరగతి బాలిక అనన్యా యాదవ్ తన స్కూల్ బ్యాగ్‌ను రక్షించుకోవటానికి మంటలంటుకున్న షెడ్ సమీపానికి వెళ్లిన వీడియోను న్యాయమూర్తులు ప్రస్తావించటం గమనార్హం. అలాంటి ఉదంతాలు అందరినీ దిగ్భ్రాంతిపరుస్తాయన్న వారి వ్యాఖ్యలతో ఏకీభవించని వారుండరు. గత నవంబర్‌లో జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం సైతం ఇటువంటి వ్యాఖ్యలే చేసింది. 'ఇళ్లు కూల్చినప్పుడల్లా నిశిరాత్రిలో నడిరోడ్లపై చిన్నారులూ, మహిళలూ విలపిస్తున్న దృశ్యాలు అరాచకానికి ఆనవాళ్లుగా నిలుస్తున్నాయి' అని ధర్మాసనం గుర్తు చేసింది. ఇలాంటి సంద ర్భాల్లో కూల్చివేతలకు పాల్పడిన అధికారుల నుంచి ఇళ్ల, దుకాణాల పునర్నిర్మాణానికి అయ్యే వ్యయం వసూలు చేయాలని కూడా చెప్పింది. ఇతర మార్గదర్శకాలు కూడా రూపొందించింది. సుప్రీంకోర్టు తాజా ఆదేశాలైనా ప్రభుత్వాల కళ్లు తెరిపించాలి. కేవలం అయిదేళ్ల కోసం ఎన్నికై అధి కారంలోకొచ్చిన ప్రభుత్వాలు శాశ్వతంగా నిలిచే రాజ్యాంగ విలువలను కాలరాయటం, ఇష్టాను సారం ప్రవర్తించటం తప్పుడు సంకేతాలిస్తుంది. సాధారణ పౌరుల్ని కూడా చట్ట ఉల్లంఘనలకు ప్రోత్సహిస్తుంది. అందుకే ప్రభుత్వాలు ఎంత త్వరగా మేల్కొంటే అంత మంచిది. నాలుగేళ్లు ఆలస్యమైనా సర్వోన్నత న్యాయస్థానంలో బాధితులకు సరైన న్యాయం దక్కటం హర్షించదగ్గది.

## మెట్రో ప్రయాణికులకు గుడ్‌న్యూస్

హైదరాబాద్, హైదరాబాద్ నగరవాసులకు మెట్రో సేవలు ఎంతో కీలకంగా మారాయి. ఎందుకంటే నగరంలో ఏ ప్రదేశానికి వెళ్లాలన్నా ట్రాఫిక్ సమస్య వల్ల చాలా సమయం పడుతుంది. అదే మెట్రోలో వెళితే.. నిమిషాల్లో వెళ్లవచ్చు. అందుకే చాలామంది మెట్రోలోనే ప్రయాణాలు సాగిస్తున్నారు. ఈ క్రమంలో మెట్రో సేవల సమయాన్ని పొడిగించాలని ఎప్పటి నుంచే డిమాండ్ చేస్తున్నారు. మన భాగ్యనగరంలో తక్కువ కాలంలోనే పాపులర్‌గా మారిన మెట్రో రైలు సర్వీసులు విషయంలోనూ అనేక మంది ప్రయాణికులు రాత్రి 12 గంటల వరకు సేవలు సేవలు అందుబాటులో ఉండాలని కోరుతున్నారు. ఎట్టకేలకు అది నెరవేరింది. ప్యాసింజర్లకు అదిరిపోయే గుడ్‌న్యూస్ చెప్పింది హైదరాబాద్ మెట్రో. మెట్రో రైల్ సమయం పొడిగించారు. పెరుగుతున్న ప్రయాణికుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని మెట్రో రైల్ సమయాన్ని పొడిగించారు హైదరాబాద్ మెట్రో అధికారులు. మారిన టైమింగ్స్ ప్రకారం.. ఇక మీదట సోమవారం నుంచి శుక్రవారం వరకు.. ఆయా టెర్మినల్ స్టేషన్స్ నుంచి ఉదయం 6 గంటలకు మొదటి మెట్రో రైలు ప్రారంభం అవుతుంది. అప్పటి నుంచి రాత్రి 11 గంటల 45 నిమిషాల దాకా రైళ్లు రాకపోకలు సాగిస్తాయి.

# ఔదార్యంలో రతన్ టాటా టాప్

న్యూఢిల్లీ,భారత దేశం ఉన్నంత కాలం రతన్ టాటా పేరు చిరస్మరణీయంగా ఉంటుంది. అంతటి సేవా గుణానికి ప్రతీక ఆయన అని వేరుగా చెప్పనక్కరలేదు. బతికుండగానే దేశం కోసం ఎన్నో త్యాగాలను చేశారు. ఎంతో సేవ చేశారు. దేశం పారిశ్రామికంగా వృద్ధి చెందేందుకు అనేక చర్యలు తీసుకున్న పారిశ్రామికవేత్తగా పేరు గడించారు. గతేడాది చనిపోయిన రతన్ టాటా ఔదార్యం మరోసారి వెల్లడైంది. తన వీలునామాలో రూ. 3800 కోట్ల ఆస్తిని దాతృత్వానికి ఇచ్చారు. ఆస్తుల్లో సింహభాగాన్ని ఛారిటీలకు కేటాయించారు. మిగిలిన దానిని కుటుంబ సభ్యులు, స్నేహితులు, ఉద్యోగులు, జంతువుకు చెందేలా వీలునామా రాశారు. రతన్ టాటాకు రూ. 10 వేల కోట్ల ఆస్తులు ఉండగా, రూ. 3800 కోట్లను దానధర్మాలకే వినియోగించారు. రతన్ టాటా గతేడాది అక్టోబర్ 9 మరణించారు. ఆయన వీలునామా తాజాగా వెలుగులోకి వచ్చింది. తన ఆస్తిలో చాలా ఎక్కువ భాగాన్ని రతన్ టాటా ఎండోమెంట్ ఫౌండేషన్, రతన్ టాటా ఎండోమెంట్ ట్రస్ట్‌లకు కేటాయించారు. షేర్లు, ఇతర పెట్టుబడులు, ఆస్తులు దాతృత్వానికే చెందుతాయని వీలునామాలో పేర్కొన్నారు. బ్యాంకుల్లో ఫిక్స్డ్ డిపాజిట్లు-, స్టాక్స్ మొత్తం రూ. 800 కోట్లలో మూడోవంతును తన సవతి తల్లి కుమార్తెలైన షరీన్ జేజీబాయి, డియాన్నా జేజీబాయికి రాశారు. రూ. 800 కోట్లలో మూడో వంతును టాటా మాజీ ఉద్యోగి, అత్యంత ఆప్తుడైన మోహిని ఎం దత్తాకు ఇచ్చారు.తన ప్రాణ స్నేహితుడైన మెహ్లీ మిస్త్రీకి అలీబాగ్‌లో ఇంటిని, మూడు తుపాకులను ఇచ్చారు. తన పెంపుడు జంతువుల కోసం ఆయన రూ. 12 లక్షలు కేటాయించారు. తన వద్ద ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్‌గా పనిచేసిన శంతను నాయుడికి ఇచ్చిన ఎడ్యుకేషన్ లోన్‌ని మాఫీ చేశారు. పొరుగింటి వ్యక్తి జేక్ మాలైట్ కు ఇచ్చిన వడ్డీ లేని రుణాన్ని మాఫీ చేశారు. ఇదిలా ఉంటే తన వద్ద పనిచేసని వంటవాడిని కూడా రతన్ టాటా మరిచిపోలేదు. తనకు ఎప్పటి నుంచో వండిపెడుతున్న కుక్ రజన్ షాకు రూ. 1 కోటి ఇచ్చాడు. ఇంటి పనులు చేసే సుబ్బయ్యకు రూ. 66 లక్షలు, సెక్రటరీ డెల్నాజ్‌కి రూ. 10 లక్షలు ఇవ్వాలని వీలునామాలో పేర్కొన్నాడు. ఇప్పుడా వీలునామపై సర్వత్రా చర్చించుకుంటున్నారు. ఆయన ఔదార్యాన్ని శ్లాఘిస్తున్నారు.


# క్రమంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

హైదరాబాద్,వారంరోజులుగా ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతూనే ఉన్నాయి. అక్కడక్కడా వాతావరణంలో మార్పులు కనిపిస్తున్నా ఇప్పటికే అనేక చోట్ల గరిష్ట ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరువగా ఉంటోంది. వాతావరణశాఖ హెచ్చరికలు మరింత భయపెడు తున్నాయి. ఏపీ, తెలంగాణలో సూర్యుడి విశ్వరూపంతో పలు ప్రాంతాలకు హెచ్చరికలు జారీ చేశారు. ఉష్ణోగ్రతలు మరింత పెరుగుతాయని ఐఎండీ అంచనా వేసింది. మరి ఏప్రిల్ మొదటి రోజునే ఇలా ఉంటే మున్ముందు పరిస్థితి ఎలాగుంటుందన్న ఆందోళన కలుగుతోంది. ఇదే ఇప్పుడు తీవ్ర భయాందోళనలు రేపుతోంది. ఎందుకంటే ఏప్రిల్, మే రెండు నెలలు తీవ్రంగా ఉండనున్నాయి. తెలుగు రాష్ట్రాలకు వాతావరణశాఖ డేంజర్ వార్నింగ్ ఇచ్చింది. రోజు రోజుకీ తెలుగు రాష్ట్రాల్లో భానుడు భగభగ మండిపోతున్నాడు. ఉదయం ఏడు గంటలకే చెంప చెళ్లుమనిపిస్తూ 8 గంటలకల్లా చుక్కలు చూపిస్తున్నాడు. సెగలు కక్కుతోన్న సూరీడు, పది గంటలకు నడినెత్తిన మంట పెట్టినట్టు పొగలు సెగలు రేపుతున్నాడు. వారం రోజులుగా ఏపీ, తెలంగాణలో ఎక్కడచూసినా ఇదే పరిస్థితి. పలు ప్రాంతాల్లో ఉదయం 11గంటలకే రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నా యంటే సూర్యుడి విశ్వరూపం అర్థంచేసుకోవచ్చు. పైగా రాబోయే మూడు రోజుల్లో ఎండలు మరింత తీవ్రంగా ఉంటాయంటూ వాతావరణశాఖ హెచ్చరించింది. అప్రమత్తంగా ఉండాలంటూ అలర్ట్ జారీ చేసింది. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో మధ్యాహ్నం ఇళ్ల నుంచి బయటికి రావడానికి జంకుతున్నారు. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలకు తోడు, వడగాల్పులు కూడా ఊహించని స్థాయిలో ఉంటుందని వాతావరణశాఖ హెచ్చరిస్తోంది. ఏప్రిల్ సెకండ్ వీక్ తర్వాత నిప్పుల కుంపటేనని హెచ్చరిస్తోంది. రాత్రుళ్లు సైతం గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కూలర్లు, ఏసిల మోతలు వినిపిస్తున్నాయి. సాధారణం కంటే 2,3 డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వేసవి ప్రారంభంలోనే ఇలా ఉంటే ఇక రానున్న రోజుల్లో పరిస్థితి ఎలా ఉంటుందో అని ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. రాత్రిపూట కూడా ఉక్కపోతతో జనం అల్లాడుతున్నారు. ఇరు రాష్ట్రాల్లో వడగాల్పులు ప్రభావం ఉంటుందని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, జగిత్యాల, నిజామాబాద్, సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబ్ నగర్, నారాయణపేట, వనపర్తి, జోగులాంబ గద్వాల, నాగర్ కర్నూల్ జిల్లాల్లో క్రమంగా ఉష్ణోగ్రతల పెరుగుదల కనినిస్తోంది. తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. మంచినీరు ఎల్లప్పుడూ వెంట ఉంచుకోవాలని.. ఎక్కువగా కొబ్బరి నీళ్లు, మజ్జిగ, ఓఆర్ఎస్ వంటివి తాగాలని చెబుతున్నారు. డీహైడ్రేషన్ సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని పేర్కొంటున్నారు.

# సిద్ధమా జగన్?

అమరావతి,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక రకంగా అదృష్టవంతుడు. జగన్ నుంచి ఏమీ కోరుకోకుండానే ఆయన్ను అభిమానించే, ప్రాణమిచ్చే లక్షలాది మంది కార్యకర్తలు, నాయకులు ఉన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఓడిపోతే తల్లడిల్లిన హృదయాలెన్నో ఉన్నాయి. ఐదేళ్ల పాలనలో తమను పట్టించుకోకుండా, రాజకీయాలకు అతీతంగా లబ్ధిదారులందరికీ సంక్షేమ పథకాలు అందించారని, అలాగే అభివృద్ధి పనులు చేశారని, కానీ ప్రచారం చేసుకోవడంలో విఫలం కావడంతోనే ఓటమి కొని తెచ్చుకున్నారనే వాదన వుంది.అలాగే చంద్రబాబు, పవన్‌కల్యాణ్ ఆచరణకు నోచుకోని, అలివికాని హామీలు ఇచ్చి ప్రజల్ని మభ్యపెట్టారనే విమర్శ కూడా లేకపోలేదు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి వాస్తవాలు చెబుతూ, తాను ఇంతకంటే ఎక్కువ ఇవ్వలేనని జగన్ చెప్పడం, ప్రజలకు మింగుడు పడలేదని వైసీపీ శ్రేణుల వాదన. ఇవన్నీ కూడా నిజమే.స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో ప్రజాప్రతినిధుల వీరోచిత పోరాటాలుపార్టీకి ఊపిరిపోశాయి. ఇవాళ వాళ్లతో జగన్ కీలక సమావేశం నిర్వహించనున్నారు. పార్టీకి భవిష్యత్‌పై భరోసా కల్పించేలా బరిలో అధికార కూటమితో ఢీకున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ సభ్యులతో జగన్ భేటీ కావడం అభినందనలు అందుకుంటోంది.అలాగే శ్రీసత్యసాయి జిల్లా రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం పాపిరెడ్డిపల్లెలో హత్యకు గురైన కురుబ లింగమయ్య భార్య, కుమారులతోనూ జగన్ ఫోన్‌లో మాట్లాడి ధైర్యం చెప్పారు. భయపడొద్దని, తాను అండగా వుంటానని భరోసా ఇచ్చారు. వారంలో తాను వచ్చి కలుస్తానని జగన్ వాళ్లకు చెప్పారు. టీడీపీ ఎమ్మెల్యే పరిటాల సునీత బంధువుల చేతిలో హత్యకు గురయ్యారని ఆరోపణలున్నాయి. జగన్ నుంచి ఇలాంటి స్పందననే కార్యకర్తలు, నాయకులు కోరుకుంటున్నారు.జగన్ మాస్ లీడర్. జగన్ బలమే జనం. అలాంటిది జనానికి దూరమైతే, సహజంగానే జగన్‌పై అసంతృప్తి, ఆగ్రహం కలుగుతాయి. గత ఎన్నికల్లో సొంత వాళ్లలో కూడా చాలా మంది ఆయనకు ఓటు వేయకపోవడానికి ప్రధాన కారణాల్లో ఇది ఒకటి. బహుశా తన వైపు నుంచి తప్పిదాలను ఆయన ఇప్పుడిప్పుడే తెలుసుకుంటున్నారనే అభిప్రాయం కలుగుతోంది.

# లోక్ సభకు 2027లో మధ్యంతరం ?




న్యూఢిల్లీ,లోక్ సభ కాల పరిమితి 2029 జూన్ వరకూ ఉంది. ఎందుకంటే 2024 జూన్ 9న నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ముచ్చటగా మూడోసారి ప్రమాణం చేసింది. అలా చూసుకుంటే ఇంకా బిగిసి నాలుగేళ్ళ పైనే ఈ రోజుకు ఉంది.అయితే దేశంలో జమిలి ఎన్నికలు అంటూ చర్చలు సాగుతున్నాయి. ఏపీలో విపక్ష వైసీపీ అయితే మూడేళ్ళలో తాము అధికారంలోకి వస్తామని అంటోంది దాని అర్ధం పరమార్ధం జమిలి ఎన్నికల మీద ఆశలే అని అంటున్నారు.అయితే జమిలి ఎన్నికలు ఈ దేశంలో జరపడం అంత సులువు కాదు. ఏకంగా ఒకటి రెండూ కాదు అయిదు కీలక అంశాలలో రాజ్యాంగ సవరణలు జరపాలి. అది జరగాలీ అంటే లోక్ సభలో రాజ్యసభలోని మొత్తం సభ్యులలో మూడింట రెండు వంతుల మంది మద్దతుగా నిలవాలి.అది అయ్యే పనేలా అంటే ప్రస్తుతం లోక్ సభలోనే బీజేపీకి సొంతంగా మెజారిటీ లేదు. మిత్రుల మద్దతుతో బొటాబొటీగా సంఖ్యాబలం ఉంది. రాజ్యసభలోనూ సగం కంటే ఒకటి రెండు నంబర్లే ఎక్కువగా ఉన్నాయి. దాంతో పాటు లోక్ సభతో పాటు దేశంలోని 28 రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాలకు ఎన్నికలు ఒకేసారి అంటే అది చాలా క్లిష్టమైన వ్యవహారం అని అంటున్నారు.అన్నింటికంటే ముందు ఒక అసెంబ్లీలో మెజారిటీ లేకనో మరో విధంగానో ప్రభుత్వం నిర్ణీత కాల వ్యవధి కంటే ముందే కూలిపోతే ఆ అసెంబ్లీని ఏమి చేస్తారు అన్నది మాత్రం అతి పెద్ద ప్రశ్న. మధ్యలో ఎన్నికలు అంటే జమిలి గొలుసు నుంచి ఆ రాష్ట్రం తప్పించుకున్నట్లే. అలాగే లోక్ సభలో కూడా మెజారిటీలు లేక కూలిన ప్రభుత్వాలు అనేకం ఉన్నాయి. ప్రజా మద్దతుతో ప్రభుత్వాలు ఏర్పాటు కానపుడు ప్రజల అభీష్టం మేరకు కొలువు తీరలేక పడిపోయినపుడు మళ్ళీ ఆ ప్రజల దగ్గరకే వెళ్ళి తీర్పు కోరాలి. ఇది ప్రజాస్వామ్యంలో ప్రాణ సమానమైన సూత్రం. ప్రజాస్వామ్యం అంటే ప్రజలే ప్రభువులు.ఇక్కడ ఎన్ని సార్లు ఎన్నికలు జరిగాయి ఎంత సమయం ఎంత ధనం వృధా అయింది అన్నది ప్రశ్న కాదు. ప్రజల మద్దతు వారు తీర్పు ఒక ప్రభుత్వానికి ఉందా లేదా అన్నదే మౌలిక సూత్రం. అలా చూసుకుంటే జమిలి ఎన్నికలు అన్నవి ఈ దేశంలో జరగడం అసంభవం అని రాజ్యాంగ నిపుణులు అంటున్నారు దాంతో కేంద్రంలో బీజేపీ కూడా మరో మార్గాన్ని ఆలోచిస్తోంది అని అంటున్నారు.బీజేపీకి మరోసారి కేంద్రంలో అధికారంలోకి రావడం ముఖ్యం. దానికి ఉత్తరప్రదేశ్ అన్నది అతి ముఖ్యమైన రాజకీయ మెట్టు. అక్కడ మొత్తం 80 ఎంపీ సీట్లు ఉన్నాయి. అయితే బీజేపీకి 2014, 2019లల్లో ఆదరించిన యూపీ 2024లో దెబ్బ కొట్టింది. దాంతో బీజేపీ బలం కాస్తా 34కి దిగిపోయింది. ఇక 2017న భారీ మెజారిటీలో యూపీ అసెంబ్లీలో బీజేపీ గెలిచింది. 2022 నాటికి ఆ బలంలో పావు వంతు పోయింది. 2027లో జరిగే ఎన్నికల్లో మూడవసారి బీజేపీ యూపీలో గెలిచి ప్రభుత్వాన్ని స్థాపిస్తుందా లేదా అన్నది అతి పెద్ద సందేహంగా ఉందిట.పైగా సమాజ్ వాది పార్టీ బాగా పుంజుకుంది. కాంగ్రెస్ కూడా బలపడుతోంది. బీఎస్పీ రూపంలో ఓట్ల చీలిక కూడా లేకుండా పోతోంది. ఆ పార్టీ క్షీణత కాంగ్రెస్ కి లాభిస్తోంది. దాంతో రెండు టెర్ములు అధికారంలో ఉన్న బీజేపీకి యాంటీ ఇంకెంబెన్సీ పెద్ద ఎత్తున ఉండొచ్చు అని ఫలితాలు తారు మారు కావచ్చు అన్నది ఒక చర్చ. అదే కనుక జరిగితే బీజేపీకి 2029 కేంద్రంలో అధికారం అనే ఆశలు అడుగంటుతాయి. అందుకే బీజేపీ యూపీని దృష్టిలో పెట్టుకునే జమిలి జపం చేస్తోంది.యూపీలో 2027 మధ్యలో జరిగే ఎన్నికలతో పాటు దేశవ్యాప్తంగా అసెంబ్లీలకు ఎన్నికలు జరిపించడం అసంభవం అని తేలిపోతున్న నేపథ్యంలో మినీ జమిలి ఎన్నికలు అన్న ప్రతిపాదనను సీరియస్ గా పరిగణిస్తోంది అని అంటున్నారు. అంటే యూపీ ఎన్నికలకు ఆరు నెలలు ఏడాది అటూ ఇటూ ఉన్న అసెంబ్లీలను కలుపుకుని ఎన్నికలు పెట్టడం అన్న మాట. అలా చూస్తే వచ్చే ఏ పశ్చిమ బెంగాల్, తమిళనాడులకు 2026 మధ్యలో ఎన్నికలు ఉన్నాయి.అలాగే 2028 మొదటి భాగంలో కర్ణాటక మధ్యప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్ వంటి చోట్ల ఎన్నికలు ఉన్నాయని అంటున్నారు. ఇంకా చూస్తే ఏడాదిలో తెలంగాణాకు ఎన్నికలు ఉన్నాయి. ఇలా వీలైనన్ని రాష్ట్రాలను అటూ ఇటూ కలిపేసి కనీసం పదికి తగ్గకుండా అసెంబ్లీలతో పాటు లోక్ సభ ఎన్నికలను ముందుకు తెచ్చి మధ్యంతరానికి బీజేపీ నాయకత్వం తీవ్రంగా ఆలోచిస్తోంది అన్న చర్చ మొదలైంది.అంటే అన్నీ అనుకూలిస్తే 2027 నవంబర్ లో కేంద్రంతో పాటు వివిధ రాష్ట్రాల్లో మిని జమిలి ఎన్నికలు పెట్టడానికి బీజేపీ సిద్ధపడుతోందని ఢిల్లీ పొలిటికల్ సర్కిల్స్ లో చర్చ అయితే ఉందిట. మరి అదే నిజమైతే మాత్రం లోక్ సభ ఎన్నికలకు రెండున్నరేళ్ళు మించి సమయం లేదనే అనుకోవాలి. బీజేపీ పూర్తి మెజారిటీతో మరోసారి అధికారంలోకి రావాలని అనుకుంటోంది. సో బీజేపీ 2029 దాకా ఆగేది లేదనే అంటున్నారు. సో చూడాలి మరి ఏమి జరుగుతుందో.

# తెలంగాణ క్యాబినెట్ విస్తరణపై ఉలుకూ పలుకూ ఎందుకు లేదు?

హైదరాబాద్,రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ రోజుకో మలుపు తిరుగుతున్నది. గత వారం రోజులుగా జరిగిన ప్రచారానికి తగ్గట్టుగా ఉలుకూ పలుకూ లేకపోవడం ఆశావహులను నిరుత్సాహపరుస్తున్నది. త్వరలో తనకు మంత్రివర్గంలో చోటు లభిస్తుందని ఒకరిద్దరు ఆశావహులు సంబురాలు కూడా చేసుకున్నారట! కానీ.. ముహూర్తంగా చెప్పిన తేదీలు ఒక్కోటీ దాటిపోతూ ఉంటే.. ఉసూరుమంటున్నారట! ఊహాగానాలకు తెరదించేలా ఒకటి రెండు రోజుల్లో మంత్రివర్గ విస్తరణ జరుగుతుందా? ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలు అనుమతించకపోతే మళ్లీ అటకెక్కుతుందా? అనే ఆందోళనలో ఆశావహులు ఉన్నారు.తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో ముఖ్యమంత్రితో కలుపుకొని మొత్తం 12 మంది ఉండగా, మరో ఆరు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం 2023 డిసెంబర్‌లో కొలువుతీరింది. త్వరలో మంత్రివర్గ విస్తరణ ఉంటుందని అధిష్ఠానం పెద్దలతో పాటు ముఖ్యమంత్రి చెబుతూ వచ్చారు. అయితే ఎప్పటికప్పుడూ వాయిదా పడుతూ వస్తున్నది. ప్రభుత్వం ఏర్పాటు అయి పదహారు నెలలు అవుతున్నా విస్తరణకు ముహూర్తం ఖరారు కాలేదు. ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి, పార్టీ పెద్దలతో భేటీ అయిన సందర్భంలో విస్తరణ ఉంటుందని వార్తలు గుప్పుమన్నాయి. చివరకు పది రోజుల క్రితం మంత్రివర్గ విస్తరణ ఉంటుందని ఒక స్పష్టమైన సంకేతం వచ్చింది. పార్టీ పెద్దలు పీసీసీ అధ్యక్షుడు బీ మహేశ్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, నీటి పారుదల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డితో భేటీ అయి చర్చించారు. నలుగురిని మంత్రివర్గంలో తీసుకునేందుకు అనుమతి లభించిందని వార్తలొచ్చాయి. త్వరలో మంత్రివర్గ విస్తరణ ఉంటుందని చెప్పిన పీసీసీ అధ్యక్షుడు.. ఎంతమందిని తీసుకుంటున్నారనేది మాత్రం వివరించలేదు.తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పండుగ, ఆ మరుసటి రోజు రంజాన్ పర్వదినం ఉన్నందున విస్తరణ ఏప్రిల్ మొదటి వారంలో ఉంటుందని ప్రచారం జరిగింది. నాలుగో తేదీ లోపు ఎప్పుడైనా జరగొచ్చని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాజ్



భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ తో భేటీ సందర్భంగా వార్త గుప్పుమున్నది. పావుగంట పాటు ముఖ్యమంత్రి, గవర్నర్‌తో ఏకాంత చర్చలు జరపడంతో ఇక మంత్రివర్గ విస్తరణ ఉంటుందని కాంగ్రెస్ కార్యకర్తలు సంబురపడ్డారు. ఏమైందో ఏమో కానీ మంగళవారం సీనియర్ నాయకుడు కే జానారెడ్డి రంగారెడ్డి జిల్లాలో ఒకరికి మంత్రి పదవి ఇవ్వాలని కోరుతూ అధిష్ఠానానికి లేఖ రాశారు. రంగారెడ్డి జిల్లాలోని ఎమ్మెల్యేలు మంగళవారం నాడు ఢిల్లీ వెళ్లి పార్టీ పెద్దలను కలిసి త్వరలో జరిగే విస్తరణలో తమ జిల్లాకు ప్రాతినిధ్యం ఇవ్వాలని కోరారు. అయితే కోమటిరెడ్డి వెంకట రెడ్డి సోదరుడు రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వకుండా ఉండేందుకు జానారెడ్డి.. రంగారెడ్డి జిల్లా అంశాన్ని తెరమీదకు తెచ్చారనే వాదన మొదలైంది. నల్లగొండ జిల్లా నుంచి ఇప్పటికే ఇద్దరు ప్రాతినిధ్యం వహిస్తుండగా, మరొకరికి ఇవ్వడం సరికాదనే చర్చ జరుగుతోంది. అది కూడా ఒకే కుటుంబంలో అన్నదమ్ములకు ఇవ్వడం మూలంగా పార్టీ బదనాం అవుతుందనే విమర్శలు కూడా ఉన్నాయి. ఈ నేపథ్యంలో జానారెడ్డి స్వయంగా రంగంలోకి దిగి, రంగారెడ్డి జిల్లాకు ప్రాతినిధ్యం కల్పించాలనే అంశాన్ని తెరమీదకు తెచ్చారంటున్నారు. జానారెడ్డి లేఖతో రాజగోపాల్ కు పదవి దక్కకపోవచ్చని, ఈ నెల 4వ తేదీ లోపు విస్తరణ కష్టమేనని సీనియర్ నాయకులు వ్యాఖ్యానిస్తున్నారు.

# ట్రంప్ ప్రతీకార సుంకాలపై పలు దేశాధినేతలు ఆగ్రహం..మోడీ మాత్రం మౌనం

వాషింగ్టన్:ప్రతీకార పన్నుల పేరుతో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన సుంకాలపై ప్రపంచ దేశాలకు చెందిన పలువురు దేశాధినేతలు తీవ్రంగా స్పందించారు. ట్రంప్ నిర్ణయంతో అమెరికా ప్రజలు మూల్యం చెల్లించుకోక తప్పదని స్పష్టం చేయటం గమనార్హం. ప్రతీకార సుంకాల ఎపిసోడ్ ను పరిశీలిస్తే.. పలు సందర్భాల్లో భారత ప్రధాని నరేంద్ర మోడీ తనకు మంచి స్నేహితుడని.. గొప్ప ఫ్రెండ్ అని చెబుతూనే భారత్ తీరును తప్పు పట్టటమే కాదు..భారత్ మీద 26 శాతం సుంకాన్ని విధించటం తెలిసిందే. ఇంత జరిగినా.. ఇప్పటివరకు ట్రంప్ ప్రతీకార సుంకం వ్యాఖ్యలపై ప్రధాని నరేంద్ర మోడీ ఇప్పటివరకు స్పందించింది లేదు. ఆయన మౌనం ఇప్పుడు పలు ప్రశ్నలకు కేరాఫ్ అడ్రస్ గా నిలిచింది.పలు దేశాలపై ట్రంప్ విధించిన ప్రతీకార సుంకాలపై పలు దేశాధినేతలు స్పందించారు. అన్ని దేశాల వారూ తమ ఉత్పత్తులను అమెరికా మార్కెట్లో అమ్ముకోవచ్చని.. అయితే కనీసం 10 శాతం సుంకం చెల్లించాలని పేర్కొన్నారు. నిజమైన స్నేహితుడు ఇలా పని చేయడంటూ మండిపడ్డారు ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ ఆల్బనీస్. ఈ సుంకాలు తాము ఊహించలేదని.. నిజమైన స్నేహితుడి చేసే పని ఇది కాదన్నారు. ట్రంప్ టారిఫ్ చర్యలు అమెరికన్ ప్రజలు మూల్యం చెల్లించుకోక తప్పదని స్పష్టం చేశారు. ఈయూ దిగుమతులపై సుంకాలు వేయటం ఏ మాత్రం సరికాదని ఇటలీ ప్రధాని జార్జియా మెలోని పేర్కొన్నారు. ఈ అంశంపై తాము అమెరికాతో ఒప్పందం చేసుకోవటానికి సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. తాము వాణిజ్య యుద్ధాన్ని కోరుకోవటం లేదని.. యూఎస్ తో కలిసి టారిఫ్ లపై ఒక ఒప్పందం చేసుకుంటామని స్వీడన్ ప్రధాని ఉల్ఫ్ క్రిస్టర్సన్ చెప్పారు. కెనడా ప్రధాని ట్రంప్ చర్యల్ని తీవ్రంగా తప్పు పట్టారు. ట్రంప్ విధించిన భారీ సుంకాలకు వ్యతిరేకంగా



పోరాడతామని.. ప్రతీకార సుంకాలు తాము విధిస్తామని ఆయన శపథం చేయటం గమనార్హం.అమెరికా అధ్యక్షుడి నిర్ణయం లక్షల్లోని కెనడియన్ల మీద ప్రత్యక్షంగా ప్రభావం చూపుతుందన్నారు. ట్రంప్ తీరుకు తగ్గట్లే.. జర్మనీ.. స్పెయిన్ తో సహా పలు దేశాలు తమ ప్రతీకార సుంకాల్ని ప్రకటించాయి. ట్రంప్ సుంకాల షాక్ ను తట్టుకోవటానికి వీలుగా బ్రెజిల్ సర్కారు ఏకంగా ఒక చట్టాన్నే తీసుకురావటం గమనార్హం. అయితే.. ఆ దేశ ప్రధాని ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఇదంతా ఒక ఎత్తు అయితే.. ప్రధాని నరేంద్ర మోడీ తన స్పందనను ఇప్పటివరకు తెలియజేయలేదు. ప్రతీకార సన్కాల ఎపిసోడ్ ను చూస్తే.. కీలకమైన ప్రతి సందర్భంలోనూ భారత్ ప్రస్తావన.. భారత ప్రధాని నరేంద్ర మోడీ పేరును ప్రస్తావిస్తూ.. భారత్ విధానాల్ని తప్పు పట్టటం తెలిసిందే. మరి.. ఇప్పటికైనా మోడీ స్పందిస్తారా? మౌనంగా ఉండిపోతారా?

# రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు సహకరించండి



అమరావతి, రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన 'రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్'ని తీర్చిదిద్దేందుకు... 'వన్ ఫ్యామిలీ-వన్ ఎంటప్రెన్యూర్' సంకల్పాన్ని నిజం చేసేందుకు పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్ సంస్థలు, ప్రొఫెసర్లు, మేధావులు ముందుకురావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ నుంచి కొత్తగా పారిశ్రామిక వేత్తలు రావాలని, నూతన ఆవిష్కరణలకు ఏపీ హబ్ కావాలని, అదే స్థాయిలో పెట్టుబడులు కూడా ఆశిస్తున్నామని అన్నారు. అందిరిలో స్ఫూర్తి నింపేందుకే ఇన్నోవేషన్‌కు హబ్‌కు రతన్ టాటా వంటి గొప్ప వ్యక్తి పేరు పెట్టామని చెప్పారు. బుధవారం సచివాలయంలో పలువురు ప్రముఖ పారిశ్రామికవేత్తలు, విద్యావంతులతో 'రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్' గురించి ముఖ్యమంత్రి సమావేశం అయ్యారు. ఆర్టీఐహెచ్ వైస్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న టాటా గ్రూపు, టాటా సన్స్ చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ సహా మరికొందరు ప్రముఖులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు. భారతీయులు దేశవిదేశాల్లో ఎంటప్రెన్యూర్లుగా ఎదిగారని, అలాగే తలసరి ఆదాయంలోనూ విదేశీయులు కన్నా ఎక్కువ ఆర్జిస్తున్నారని, వారిలో 30 శాతం తెలుగు ప్రజలు ఉన్నందుకు తనకు గర్వంగా ఉందని ముఖ్యమంత్రి అన్నారు. నిజానికి ఇప్పుడు తెలుగు ప్రజలు ఈ స్థాయికి చేరుకోవడానికి తాను మొదటిసారి ముఖ్యమంత్రి అయినప్పుడు తీసుకువచ్చిన సంస్కరణల ఫలితమని చెప్పారు. సీఐఐ సమావేశాలు నిర్వహించడం, ఇంజినీరింగ్ కాలేజీలు నెలకొల్పడం, మైక్రోసాఫ్ట్ సహా ప్రముఖ కంపెనీలు ఏర్పాటయ్యేలా చూడటంతో హైదరాబాద్ దశ-దిశ మారిపోయిందన్నారు. నాడు హైదరాబాద్‌ను ఐటీ- హబ్ చేసినట్టు-గానే, ఇప్పుడు అమరావతిని క్వాంటమ్ వ్యాలీ చేయాలనేది తన సంకల్పంగా చెప్పారు. అలాగే 'వన్ ఫ్యామిలీ - వన్ ఐటీ- ప్రొఫెషనల్' అని గతంలో తాను చేసిన ప్రయత్నాలు మంచి ఫలితాలు ఇచ్చాయని గుర్తు చేశారు. భారతీయులు ఎక్కడ ఉన్నా ఆయా ప్రాంతాలను, అక్కడ పరిస్థితులను ఆకళింపు చేసుకుని ప్రతిభతో రాణిస్తున్నారని అన్నారు. దూరం అనేది ప్రపంచంలో ఒక సమస్య కాదన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వైపు అడుగులు వేశామన్నారు. గతంలో తమ ప్రభుత్వం పీ3 కార్యక్రమాన్ని చేపట్టిందని దాంతో కొన్ని కుటు-ంబాలు ఆర్థికంగా నిలదొక్కుకున్నాయని... ఈసారి జీరో పావర్టీ-పీ4 కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్టు- ముఖ్యమంత్రి చెప్పారు. సమాజంలో ఉన్నత వర్గాలు, అట్టడుగున ఉన్న పేదలకు అండగా నిలవడమేనని అన్నారు. అంబేద్కర్, అబ్దుల్ కలాం వంటి వారు ఇతరుల సహాయంతోనే పైకి వచ్చారని ముఖ్యమంత్రి వివరించారు. మీరందరూ కూడా సమాజంలో సమానతల కోసం, పేదరిక నిర్మూలనకు కదిలిరావాలని, అందరూ పీ4 కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. 'వన్ ఫ్యామిలి-వన్ ఎంటప్రెన్యూర్', జీరో పావర్టీ-పీ4 కార్యక్రమాలు ఎంతో ఉన్నతమైనవని... ముఖ్యమంత్రి ఆశయంపై సమావేశానికి హాజరైన పలువురు హర్షం వ్యక్తం చేశారు. మరోవైపు వచ్చే ఏడాది కల్లా అమరావతిలో బిట్స్ పిలానీ క్యాంపస్ ఏర్పాటు- చేసి ఫస్ట్ బ్యాచ్ అడ్మిషన్లు చేపడతామని బిట్స్ పిలానీ వైస్ చాన్సలర్ వి.రామగోపాలరావు, అలాగే అమరావతి క్వాంటమ్ వ్యాలీలో కూడా తాము భాగస్వామి కావాలనుకుంటు-న్నామని చెప్పారు. విశాఖపట్నంలో జీఎంఆర్ ఐటీ- ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటు చేస్తామని జీఎంఆర్ సంస్థల అధినేత జీఎంఆర్ అన్నారు. వచ్చే ఐదేళ్లలో 20,000 స్టార్టప్‌లు ఏర్పాటు అయ్యేలా చూడాలనేది ప్రభుత్వ లక్ష్యం. దీంతో లక్ష మందికి ఉద్యోగాలు లభిస్తాయి. 10 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లు వస్తాయి. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌గా అమరావతి ఉంటుంది. దీనికి గ్రూపు లీడర్‌గా టాటా గ్రూపు ఉంటుంది. ఎల్ అండ్ టీ-, ఎఎంఎన్ఎస్ పార్టనర్లుగా వ్యవహరిస్తాయి. అమరావతి హబ్‌కు రాష్ట్రంలో 5 స్పోక్స్ అనుబంధంగా ఉంటాయి.

# మినీ జమిలీకి కేంద్రం కసరత్తు!




న్యూఢిల్లీ,దేశ వ్యాప్తంగా ఒకే దఫా ఎన్నికలు జరపాలని బీజేపీ కోరుకుంటోంది. జమిలీ ఎన్నికలపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో కమిటీ ఏర్పాటు చేసి, నివేదిక కూడా తెప్పించుకుంది. జమిలీ ఎన్నికల ఆవశ్యకతపై దేశ వ్యాప్తంగా ఆరోగ్యకరమైన చర్చలు నిర్వహించాలని బీజేపీ నాయకత్వం పిలుపునివ్వడం ప్రాధాన్యం సంతరించుకుంది. దేశమంతా ఒకేసారి ఎన్నికలు జరపడం ప్రస్తుతానికి వీలు కాదనే అభిప్రాయంలో బీజేపీ వుంది.అందుకే మినీ జమిలీ ఎన్నికలకు వెళ్లాలని కేంద్రంలో అధికారం చెలాయిస్తున్న బీజేపీ వ్యూహాత్మకంగా ముందుకెళుతున్నట్టు విశ్వసనీయ సమాచారం. ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు 2027లో జరగనున్నాయి. ఉత్తరప్రదేశ్‌లో బీజేపీపై వ్యతిరేకత కనిపిస్తోందనే ప్రచారం జరుగుతోంది. ఒకవేళ ఉత్తరప్రదేశ్‌లో బీజేపీకి వ్యతిరేక ఫలితాలు వస్తే, దాని ప్రభావం పార్లమెంట్ ఎన్నికలపై పడుతుందని బీజేపీ జాతీయ నాయకత్వం ఆందోళన చెందుతోంది.అందుకే ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలతో పాటు పార్లమెంట్ ఎన్నికలకు వెళ్లాలని ఆ పార్టీ తీవ్రంగా కసరత్తు చేస్తున్నట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. అదే సమయంలో ఆ సమయానికి ఆరు నెలల ముందు లేదా వెనుక అసెంబ్లీ కాలపరిమితి పూర్తి చేసుకునే రాష్ట్రాల్లో కూడా ఎన్నికలు జరపాలని, తద్వారా మినీ జమిలీ చేపట్టినట్టు అవుతుందని కేంద్రం వ్యూహాత్మకంగా అడుగులు ముందుకేస్తోంది.అందుకే జమిలీ ఎన్నికలపై ప్రజల్లో అవగాహన తీసుకురావాలని బీజేపీ భావిస్తోంది. ప్రస్తుతానికి ఢిల్లీ బీజేపీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం మేరకు 2027, నవంబర్‌లో మినీ జమిలీ ఎన్నికలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. రానున్న రోజుల్లో ఇది మరింత వేగం అందుకోనుంది.

### కొడాలి నానికి బైపాస్ సర్జరీ

ముంబై,గత కొద్దిరోజుల నుంచి గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్న మాజీ మంత్రి, వైసీపీ నేత కొడాలి నానికి గుడె ఆపరేషన్ జరిగింది. ఆయన గుండె ఆపరేషన్ చేయించుకోవడానికి ముంబైకి వెళ్లారు. ముంబైలోని ఏషియన్ హార్ట్ కేర్ సెంటర్‌లో చేరారు. అక్కడి వైద్యులు తాజాగా కొడాలి నానికి బైపాస్ సర్జరీ చేశారు. సర్జరీ విజయవంతం అయింది. ప్రస్తుతం ఆయన వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. మరికొన్ని రోజుల్లో డిశ్చార్జ్ అయ్యే అవకాశం ఉంది. కొద్దిరోజుల క్రితం కొడాలి నాని తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. దీంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేరారు. ఆయన్ను పరీక్షించిన వైద్యులు గుండెకు సంబంధించిన సమస్య వచ్చినట్లు- గుర్తించారు. ఆయన గుండెల్లో మూడు వాల్వ్ పూడుకు పోయినట్లు- తెలుస్తోంది. గత ఐదు రోజుల నుంచి ఆయన అక్కడే చికిత్స పొందుతున్నారు. తాజాగా, కొడాలి నానిని హైదరాబాద్ నుంచి ముంబై తీసుకెళ్లారు. ప్రత్యేక విమానంలో ముగ్గురు డాక్టర్ల పర్యవేక్షణలో ముంబై తీసుకెళ్లారు.అక్కడి ఏషియన్ హార్ట్ కేర్ సెంటర్‌లో సర్జరీ జరిగింది. అయితే, ఆయనకు గుండె సంబంధిత సమస్యలతో పాటు- మరికొన్ని వ్యాధులు కూడా ఉన్నట్లు సమాచారం.

# ఎంబీసీ కులాల అభివృద్ధికి బాబు కృషి

అమరావతి,రాష్ట్రంలో ఎంబీసీ కులాల అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు చిత్తశుద్ధితో ఉన్నారని, ఇళ్ల స్థలాలతో పాటు ఆధార్ కార్డులు, గుర్తింపు కార్డులు అందజేస్తామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఎంబీసీలకు ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చనున్నట్లు- తెలిపారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో ఎంబీసీ కుల సంఘాల నాయకులతో మంత్రి సవిత భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆమె ఆ కులాల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, కూటమి విజయంలో ఎంబీసీ కులాలు ముఖ్యపాత్ర పోషించాయన్నారు. సంచార జాతులను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చేయాలన్నదే సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమన్నారు. సమావేశంలో తన దృష్టికి తీసుకొచ్చిన ప్రతి అంశాన్నీ సీఎం చంద్రబాబుకు వివరిస్తానన్నారు. ఎంబీసీ సమస్యలపై సీఎం చంద్రబాబుకు పూర్తి అవగాహన ఉందన్నారు. గత ఎన్నికల సమయంలో సంచార జాతులకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతామని స్పష్టంచేశారు. సంచార జాతులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేస్తామన్నారు. ఇళ్ల స్థలాలతో పాటు ఆధార్ కార్డులు, గుర్తింపు కార్డులు మంజూరు చేస్తామన్నారు. కుల ధ్రువీకరణ పత్రాల జారీలో ఉన్న ఇబ్బందులను తొలగిస్తామన్నారు. కళాకారులకు పెన్షన్ల మంజూరు విషయమై సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లనున్నట్లు- తెలిపారు. సంచార జాతుల పిల్లలకు రెసిడెన్షియల్ స్కూళ్లో అడ్మిషన్లు కల్పిస్తామన్నారు. ఆదరణ పథకంలో భాగంగా సంచార జాతులకు అవసరమైన పరికరాలు సమకూర్చుతామన్నారు. రాష్ట్రంలో బెగ్గింగ్ అనే మాటే వినబడకూడదని సీఎం చంద్రబాబు లక్ష్యంగా పెట్టుకున్నారని మంత్రి సవిత తెలిపారు. అందుకోసమే ఎంబీసీకి చెందిన సంచార జాతులతో స్వయం ఉపాధి పథకాల్లో భాగంగా యూనిట్లు- ఏర్పాటు- చేయనున్నట్లు- తెలిపారు. ప్రతి ఇంటి నుంచి ఒకరిని వ్యాపారవేత్తగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టు-కున్నారన్నారు. 2014-19 మధ్య బ్యాంకులతో సంబంధం లేకుండా 90 శాతం సబ్సిడీతో సంచార జాతులకు సీఎం చంద్రబాబునాయుడు రూ.30 వేల మేర ఆర్థిక చేయూత అందించారన్నారు.



అదే మాదిరిగా ఎంబీసీలకు కూటమి ప్రభుత్వం ఆర్థిక భరోసా అందజేయనుందన్నారు. గతంలో కంటే అదనంగా ఆర్థిక సాయమందించేలా చర్యలు తీసుకుంటు-న్నామన్నారు. నిరక్షరాస్యత కారణంగానే సంచార జాతులు అభివృద్ధిని నోచుకోలేకపోతున్నాయని మంత్రి సవిత ఆవేదన వ్యక్తంచేశారు. సంచార జాతుల వారు తమ పిల్లలను విద్యకు దూరం చేయొద్దని సూచించారు. విద్యతోనే ఆర్థికంగా, సామాజికంగా గుర్తింపు లభిస్తుందన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనా పిల్లలను బడులకు పంపాలని, సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి లోకేశ్ అండగా నిలుస్తారని భరోసా ఇచ్చారు. రెసిడెన్షియల్ స్కూళ్లో సంచార జాతుల పిల్లలకు నేరుగా అడ్మిషన్లు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇదే విషయమై మంత్రి నారా లోకేశ్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు- తెలిపారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల మాదిరిగా విద్యా సంస్థల్లో రాయితీపై సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళతానన్నారు. అర్హులైన సంచార జాతుల విద్యార్థులకు విదేశీ విద్యా పథకం కింద అవకాశం కల్పిస్తామన్నారు. ఈ సందర్భంగా ఎంబీసీ నాయకులు మాట్లాడుతూ, గత టీ-డీపీ ప్రభుత్వ హయాంలోనే తమకు న్యాయం జరిగిందని, మరోసారి సీఎం చంద్బ్రాబునాయుడు అధికారంలోకి రావడంతో, తమ బతుకులకు భరోసా లభించిందని ఆశాభావం వ్యక్తంచేశారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com